## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# నిరంతర వార్తా ప్రవాహం జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:292 | శనివారం మే 23, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## 24 రాజ్యసభ స్థానాలకు ఎన్నికల షెడ్యూల్ విడుదల

**జూన్, జులైలో 24 మంది రాజ్యసభ సభ్యుల పదవీకాలం ముగియనుంది.**

జూన్, జులైలో 24 మంది రాజ్యసభ సభ్యుల పదవీకాలం ముగియనుంది. ఈ నేపథ్యంలో పది రాష్ట్రాల్లోని 24 రాజ్యసభ స్థానాలకు ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. జూన్ 18న రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఈసీ తెలిపింది. జూన్ 1న నోటిఫికేషన్, నామినేషన్ల దాఖలుకు జూన్ 8 చివరి తేదీ. 9న నామినేషన్ల పరిశీలన. నామినేషన్ల ఉపసంహరణకు జూన్ 11 వరకు గడువు తేదీగా ఈసీ ప్రకటించింది. ఎన్నికలు ముగిసిన రోజు సాయంత్రం 5 గంటల నుంచి ఓట్ల లెక్కింపు జరగనుంది. జూన్ 20 కల్లా ఎన్నికల ప్రక్రియ ముగియనుంది. పేజి 2లో ▶



## 'వాయుఅస్త్ర' ప్రయోగం విజయవంతం

- స్వదేశీ 'వాయుఅస్త్ర' ప్రయోగం విజయవంతం
- నిబే లిమిటెడ్ రూపొందించిన లాయిటరింగ్ మ్యూనిషన్
- పోఖ్రాన్, జోషిమఠ్‌లో విజయవంతమైన పరీక్షలు
- 100 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాన్ని ఛేదించిన 'వాయుఅస్త్ర-1'
- 10 కిలోల వార్‌హెడ్ మోసుకెళ్లే సామర్థ్యం
- లక్ష్యాన్ని టార్గెట్ చేసి మధ్యలోనే విరమించే టెక్నాలజీ
- ఇన్‌ఫ్రారెడ్ కెమెరాతో రాత్రిపూట కచ్చితమైన దాడులు



స్వదేశీ రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేసే దిశగా భారత్ అడుగులు వేస్తోంది. తాజాగా ప్రైవేట్ రక్షణసంస్థ అయిన నిబే లిమిటెడ్ తన సొంత ఖర్చుతో వాయుఅస్త్ర (ఝఎబ ాార్‌తీు) లాయిటరింగ్ మ్యూనిషన్ ప్రయోగాన్ని విజయవంతంగా నిర్వహించింది. గత నెల 18, 19 తేదీల్లో రాజస్థాన్‌లోని పోఖ్రాన్‌లో, ఆ తర్వాత 26, 27 తేదీల్లో ఉత్తరాఖండ్‌లోని జోషిమఠ్ వద్ద ఈ ప్రయోగాన్ని నిర్వహించినట్లు ఆ కంపెనీ తెలిపింది. పేజి 2లో ▶



## 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం

- తెలంగాణ వృద్ధి రేటు 10.7 శాతం
- దేశ సగటు కంటే వేగంగా వృద్ధి రేటు
- పట్టణీకరణతో సేవల రంగానికి భారీ అవకాశాలు
- విద్యార్థుల రుణాలు భవిష్యత్ పెట్టుబడులు
- రూ.5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు వడ్డీ లేని రుణాలు
- బ్యాంకర్ల సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

సంక్షేమ పథకాలు, ఆర్థిక స్వావలంబన, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, మహిళా సాధికారత, మూసీ పునరుజ్జీవంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యతలను ఇస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. శుక్రవారం మహాత్మాజ్యోతి రావు పూలే ప్రజాభవన్ లో జరిగిన 49వ రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో ఆయన పాల్గొన్నారు.

2లో





## కిడ్నీ మార్పిడి చికిత్సల్లో నిమ్స్ ఘనత వైద్య బృందాన్ని అభినందించిన సిఎం రేవంత్

కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్స్‌లో అరుదైన మైలురాయిని అందుకున్న నిమ్స్ వైద్య బృందానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. హైదరాబాద్‌లోని నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కిడ్నీ మార్పిడి చికిత్సలో దేశంలోనే అరుదైన రికార్డు నమోదు చేసింది. నిమ్స్ యూరాలజీ విభాగం ఇప్పటివరకు 2,000 కిడ్నీ ట్రాన్స్‌ఎ÷-లాంట్స్ పూర్తి చేసింది. కిడ్నీ మార్పిడిలో దక్షిణ భారత దేశంలో నిమ్స్ నంబర్ వన్‌గా నిలిచింది. దేశంలో కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్స్‌లో గుజరాత్‌లోని ఐకేడీఆర్‌సీ మొదటి స్థానంలో ఉంది. రెండో స్థానంలో లూథియానా క్రిస్టియన్ కాలేజీలో ఉండగా.. నిమ్స్ మూడో స్థానంలో నిలిచింది. ఈ అరుదైన మైలురాయిని సాధించి కిడ్నీ బాధితులకు విశేష సేవలు అందించిన నిమ్స్ వైద్య బృందానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ 2,000 మందిలో 1,900 మంది అంటే

## అమరావతిలో అభివృద్ధి చూసి జగన్‌కు భయం మొదలైంది: మంత్రి అచ్చెన్నాయుడు

- జగన్ పాలనలో రాష్ట్రం భ్రష్టుపట్టిందన్న అచ్చెన్నాయుడు
- చంద్రబాబు సమర్థ నాయకత్వంతో అభివృద్ధి వేగం పెరిగిందని వ్యాఖ్య
- గత రెండేళ్లలో ఊహించని స్థాయిలో అభివృద్ధి జరిగిందని వెల్లడి
- సంక్షేమం, అభివృద్ధిపై జగన్ మాట్లాడలేదని విమర్శ
- దేశానికి చంద్రబాబు రోల్ మోడల్‌గా నిలుస్తున్నారన్న మంత్రి
- అమరావతి అభివృద్ధి చూసి జగన్‌కు భయం మొదలైందని వ్యాఖ్య
- వచ్చే ఎన్నికల్లో వైకాపాకు 11 సీట్లు కూడా రావని జోస్యం



2లో

## పోక్సో కేసు నిందితుడిని 9 రోజులు దాచిపెట్టిందెవరు?: కేటీఆర్



- పోక్సో కేసులో సీఎం రేవంత్, బండి సంజయ్ కుమ్మక్కయ్యారన్న కేటీఆర్
- బండి భగీరథ్‌ను కాపాడే ప్రయత్నం జరిగిందని ఆరోపణ
- కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఎన్నికలకు రావాలని సవాల్
- రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లు సరిగా జరగట్లేదని విమర్శ
- 35 శాతానికి మించి కొనుగోళ్లు జరగలేదన్న కేటీఆర్
- కొనుగోలు కేంద్రాల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వ్యాఖ్య

2లో



## జగన్ మావిగన్ పేరుతో మభ్యపెడుతున్నారు:

- మావిగన్ పేరుతో జగన్ ప్రజలను మభ్యపెడుతున్నారన్న మంత్రి కొల్లు రవీంద్ర
- గత ఐదేళ్లలో అమరావతిని నాశనం చేశారని విమర్శ
- వైకాపా పాలనలో రాష్ట్రం భ్రష్టుపట్టిందని ఆరోపణ
- చంద్రబాబు నేతృత్వంలో అభివృద్ధి, సంక్షేమం వేగంగా జరుగుతోందని వ్యాఖ్య
- అభివృద్ధిని చూసి వైకాపా ఓర్వలేకపోతోందని మండిపాటు

2లో

## పాస్టర్ అభినయ్ వ్యవహారం వెనుక ఎవరున్నారో తేలుస్తాం: అనిత



- పాస్టర్ అభినయ్ వ్యవహారంపై హోంమంత్రి అనిత ఆగ్రహం
- ఘటనపై విచారణ కొనసాగుతోందని వెల్లడి
- కుట్ర లేకపోతే కడప నుంచి అల్లూరికి ఎందుకువచ్చారని ప్రశ్న
- గిరిజనులను నమ్మించి పాస్టర్ అవతారం ఎత్తారని విమర్శ
- అభినయ్ వెనుక ఉన్న వారిని త్వరలో బయటపెడతామన్న అనిత
- కస్టడీలోకి తీసుకుని విచారణ చేస్తామని స్పష్టం
- దాడి, హత్యాయత్నం ప్రచారం కట్టుకథేనని పోలీసుల తేల్చివేత
- కారుపై దాడి సన్నివేశాలు నటింపజేసినట్లు గుర్తింపు

2లో

## బీఆర్‌ఎస్ ప్రభుత్వం రాగానే ఫ్యూచర్‌సిటీని రద్దు చేస్తాం:

- బీఆర్‌ఎస్ ప్రభుత్వం రాగానే ఫ్యూచర్‌సిటీ రద్దు చేస్తామన్న హరీశ్‌రావు
- ఫార్మాసిటీకే కేంద్ర పర్యావరణశాఖ అనుమతి ఇచ్చిందని వ్యాఖ్య
- డీవియేషన్ ఉంటే రైతుల భూములు తిరిగి ఇవ్వాలన్న చట్టం ప్రస్తావన
- ఫార్మాసిటీ కొనసాగిస్తామని రేవంత్ సర్కార్ కోర్టుకు చెప్పిందని ఆరోపణ

కాంగ్రెస్ ప్రభుత్వం డ్రామా చేస్తోందని విమర్శ



2లో

## వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబుకు ఎదురుదెబ్బ

రాజమహేంద్రవరం: వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబుకు రాజమహేంద్రవరం ప్రత్యేక కోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. సాక్షులను బెదిరించిన కేసులో బెయిల్ ఇచ్చేందుకు న్యాయస్థానం నిరాకరించింది. రెగ్యులర్ బెయిల్ ఇవ్వాలన్న అనంతబాబు పిటిషన్‌ను కొట్టివేసింది. డ్రైవర్ వీధి సుబ్రమణ్యం హత్యకేసులో నలుగురు సాక్షులను అనంతబాబు ప్రలోభపెట్టారు. తనకు అనుకూలంగా సాక్ష్యం చెప్పకపోతే చంపుతానని బెదిరించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కాకినాడ జిల్లా సర్పవరం పోలీసులు ఏప్రిల్ 24న అనంతబాబును అరెస్టు చేశారు. ప్రస్తుతం రాజమహేంద్రవరం సెంట్రల్



# సంపాదకీయం

## మన స్వదేశీయంలో విదేశీయానిదే విజయమా?

సప్తపదులు, సప్తనదులు, సప్తస్వరాలు, సప్తరుషులు.. ఇట్లా ఏడు అంకె చుట్టూ అనేక జీవిత, ఖగోళ, భౌగోళిక అంశాలను ముడిపెట్టటం మనకు కొత్తకాదు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ మొదలుపెట్టిన యుద్ధంతో ఏర్పడిన సంక్షోభాన్ని ఎదుర్కోటానికి ప్రజలు త్యాగాలూ, పొదుపులూ చేయాలంటూ ప్రధాని మోదీ కూడా సప్తసూత్రాలను ప్రకటించారు. దేన్నైనా సప్తసూత్రాలుగా చెబితే ప్రజలను బాగా ఆకర్షిస్తుందనే మోదీ భావించి ఉండొచ్చు. సప్తానికి మన సంస్కృతి చాలా ప్రాధాన్యతను ఇచ్చింది. అందులో సందేహం ఏమీలేదు. ఇక సంస్కృతిలో బాగా పాతుకుపోయిన భావాలను ఉపయోగించుకుని రాజకీయంగా ప్రజలను సమాయత్తం చేయటం అన్ని దేశాల్లోనూ ఉంది. ఇటీవల కాలంలో ఈ విషయంలో మోదీ ప్రదర్శించే ప్రతిభ అసాధారణమైంది! ఇందులో ఆయన దరిదాపులకు వచ్చే నేతలను ప్రపంచం మొత్తంలోనే వేళ్లమీద లెక్కపెట్టొచ్చు. ఆచారాలు, నమ్మకాలు, ఇష్టాయిష్టాల్లో ఎంతో వైవిధ్యం ఉన్న దేశంలో మంచికైనా చెడుకైనా సంస్కృతిని ఆధారం చేసుకుని జనాన్ని రాజకీయ లక్ష్యాలవైపు ఆకర్షించటం అంత సులువుకాదు. రాజకీయ లక్ష్యాలు సంకుచితమైనవైతే సంస్కృతి కూడా చివరికి అదే దారిలోకి వెళుతుంది. దీనికి ఏ దేశమూ మినహాయింపుకాదు.

ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్‌లు 40 రోజులపాటు భీకరంగా దాడులు చేశాయి. వీటిని అసాధారణలో రీతిలో తట్టుకుంటూ ఇరాన్ ప్రతిదాడులనూ చేసింది. గల్ఫ్‌దేశాల్లోని అమెరికా సైనికస్థావరాలు ఆ ప్రతిదాడుల్లో తీవ్రంగా దెబ్బతిన్నాయి. అమెరికాకు ఇంతకు మించిన తలవంపు ఇటీవల కాలంలో మరొకటి లేదు. కాల్పుల విరమణ ప్రకటించిన తర్వాత కూడా హోర్ముజ్ జలసంధిని అమెరికా దిగ్బంధం చేయటంతో చమురు, సహజవాయువు, ఎరువుల రవాణాకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ప్రపంచ సరఫరా వ్యవస్థే గాడితప్పింది. అయినా అయిదు రాష్ట్రాల ఎన్నికలు ముగిసే వరకూ యుద్ధప్రభావం గురించి విపులంగా ప్రధాని మోదీ ఎప్పుడూ మాట్లాడలేదు. అంతకు ముందుకూడా అమెరికా, ఇజ్రాయెల్ చేస్తున్న యుద్ధం అంతర్జాతీయ చట్టాలకు వ్యతిరేకమని బహిరంగంగా ప్రకటించనూ లేదు. యుద్ధంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం అయిపోతోందనీ దాన్ని దృష్టిలో పెట్టుకునైనా యుద్ధం ఆపాలనీ కోరలేదు. కొండెక్కిన చమురు ధరలతోనూ ఇతరత్రానూ దిగుబడుల భారం పెరిగి విదేశీ మారకద్రవ్య నిల్వలు భారీగా హరించుకుపోయే ప్రమాదం ముంచుకొస్తూ ఉండటంతో త్యాగాలు చేయాలనీ, పొదుపులు పాటించాలనీ ప్రజలకు పిలుపునిచ్చారు.

సప్తసూత్రాల్లో స్వదేశీ వస్తువులను కొనాలనే పిలుపు కూడా ప్రధానంగా ఉంది. గ్లోబలైజేషన్ తర్వాత ఈ స్వదేశీ నినాదం ఎంతమేరకు ఆచరణాత్మకమో పరిశీలిస్తే మనకు ఆశ్చర్యం కలుగుతుంది. ఏదీ విదేశీ, ఏదీ స్వదేశీ అన్న గీతలు గీయటం కూడా కష్టమైపోతోంది. మేడిన్ ఇండియా వస్తువుల లోగుట్టుని లోతుగా చూస్తే అందులోని విదేశీయత రట్టు అవుతుంది. నూటికినూరుపాళ్లూ స్వదేశీ కంపెనీ ఉత్పత్తులనే కొనాలనుకుంటే మన ఎంపిక చాలా పరిమితం అయిపోతుంది. విదేశీ మారకద్రవ్యం పొదుపు లక్ష్యంగా ఇక్కడ తయారయ్యే వస్తువులను కొనుగోలు చేయించటమే మోదీ పిలుపు పరమార్థమైతే మనం పెద్దగా ఆలోచించాల్సిన అవసరం ఉండదు. 90శాతం మంది ప్రజలకు ఇక్కడే దొరికే వస్తువులే బోలెడు అందుబాటులో ఉన్నాయి. వీటిల్లో అచ్చంగా ఏవి స్వదేశీ అన్నవే సమస్య! మనం రోజూ వాడే వస్తువులనూ, ఉపకరణాలనూ స్వదేశీ కంపెనీలే తయారుచేయటం లేదు. అవి ఇక్కడ ఉత్పత్తి అవుతున్నా వాటిని స్వదేశీయతకూ, స్వావలంబనకూ ఉదాహరణలుగా చెప్పుకోలేం. అవన్నీ ప్రధానంగా విదేశీ కంపెనీల చేతుల్లో ఉన్నాయి. సర్ఫ్ ఎక్సెల్, లక్స్, లైఫ్‌బాయ్, క్లినిక్ ప్లస్, డవ్, క్లోజప్, బ్రూక్‌బాండ్ రెడ్‌లేబుల్, బ్రూ, హార్లిక్స్, బూస్ట్, లేస్, ట్రోపికానా, జిలెట్, హెడ్ అండ్ షోల్డర్స్, కాల్గేట్, పెప్సోడెంట్, మ్యాగీ, నెస్‌కేఫ్, కిట్‌క్యాట్, సెరెలాక్, కెల్లాగ్ కోర్న్‌ఫ్లేక్స్, కోకకోలా, థమ్స్‌అప్, పెప్సీ, కుర్కురే, వ్యాసలీన్, లాక్మే, పాండ్స్, రిన్, పియర్స్ లాంటి ఉత్పత్తులన్నీ విదేశీ బహుళజాతి సంస్థలకు అనుబంధంగా ఉన్న కంపెనీల నుంచే వస్తున్నాయి. మనం వినియోగించే వస్తువులన్నీ లెక్కలోకి తీసుకుంటే ఈ జాబితా ఇంకా పెరుగుతుంది. ఈ కంపెనీల్లో భారతీయుల పెట్టుబడులు లేవా? అంటే ఉన్నాయి. అవన్నీ చాలా వరకూ 45శాతం లోపే ఉంటాయి. కానీ విదేశాల్లోని మూల కంపెనీలకు సంబంధించిన పెట్టుబడులే అధికంగా ఉంటాయి. కీలక నిర్ణయాలన్నిటినీ అవే శాసిస్తాయి. ఐటీసీ, అమూల్, డాబర్, మ్యారికో, బ్రిటానికా, గోద్రేజ్, పార్లే లాంటి భారత కంపెనీల ఉత్పత్తులు కూడా మార్కెట్‌లో రాణిస్తున్నాయి. కానీ వీటి ఉత్పత్తుల వాటా మార్కెట్‌లో 42--48శాతం మధ్యలోనే ఉంటుంది. వీటితో పోల్చితే బహుళజాతి సంస్థల అనుబంధ కంపెనీల ఉత్పత్తుల వాటా ఎక్కువ. అది 52--58శాతం ఉంటుంది. నెలనెలా వాడుకునే ఈ ఉత్పత్తుల్లో భారత యాజమాన్యంలోని కంపెనీల వాటా 45శాతం ఉండటం ఊరటగా అనిపించొచ్చు. కంప్యూటర్లు, వాహనాలు, రిఫ్రిజిరేటర్లు, మొబైల్స్ దగ్గరకు వెళితే స్వదేశీ కంపెనీలు ఎక్కడో ఉంటున్నాయి. ముందుగా మొబైల్ ఫోన్ల సంగతి చూద్దాం. భారతీయుల యాజమాన్యంలో ఉన్న మొబైల్ కంపెనీలు లావా, మైక్రోమాక్స్, కార్బన్ తయారుచేసే మొబైళ్ల మార్కెట్ వాటా 2--3శాతం మధ్య ఊగిసలాడుతూ ఉంటుంది. మిగతావన్నీ విదేశీ కంపెనీల మొబైళ్లే. యాపిల్ ఫోన్లను ఇక్కడ తయారుచేసే కంపెనీల్లో కూడా ఫాక్స్‌కాన్‌దే (తైవాన్) ఆధిపత్యం. మన టాటా ఎలక్ట్రానిక్స్ కంపెనీ కూడా 35 శాతం వరకూ యాపిల్ ఫోన్లను తయారుచేస్తోంది. విస్ట్రన్, పెగట్రాన్ లాంటి తైవాన్ కంపెనీలో షేర్లు కొనుగోలుచేసి యాజమాన్యాన్ని పొందటంతో టాటా ఎలక్ట్రానిక్స్ ఆ పనిని సులభంగా చేయగలుగుతోంది.

ఇక రిఫ్రిజిరేటర్ల పరిస్థితి చూసినా మనకు ఈ దృశ్యమే కనపడుతుంది. పది ప్రధాన బ్రాండ్లను తీసుకుంటే అందులో గోద్రేజ్, వీడియోకోన్‌లు మాత్రమే స్వదేశీ యాజమాన్యం కింద ఉన్నాయి. మిగతావన్నీ విదేశీ యాజమాన్యాలకు చెందినవే. వాటి మార్కెట్ వాటా 80--90శాతం మధ్యలో ఉంటుంది. కార్ల వ్యవహారాన్ని చూసినా పరిస్థితిలో మార్పు కొద్దిగానే కనపడుతోంది. భారతీయ కంపెనీల కార్ల మార్కెట్ వాటా ఇప్పటికీ 15--25 శాతం మధ్యలోనే ఉంది. 12 ప్రధాన కార్ల కంపెనీల్లో టాటామోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా మాత్రమే భారత యాజమాన్యానికి చెందినవి. విదేశీ కార్ల కంపెనీల మార్కెట్ వాటా 75--85శాతం మధ్యలో ఉంటుంది. కంప్యూటర్ల తయారీలో స్వదేశీ కంపెనీల వాటా 3--10శాతం మధ్యలో ఉంటే విదేశీ కంపెనీలు 90--97శాతం వాటాతో మార్కెట్‌ను శాసిస్తున్నాయి. ఒకప్పుడు హెచ్‌సీఎల్, జెనిత్, విప్రో కంప్యూటర్లు భారతీయ బ్రాండ్లుగా మార్కెట్‌లో బాగానే ఉండేవి. కాలక్రమంలో విదేశీ కంపెనీల ధాటికి తట్టుకోలేకపోయాయి. ఇప్పుడు ఎక్కడ చూసినా హెచ్‌పీ, డెల్, లెనోవో, యాపిల్, ఏసర్, ఏసస్ కంప్యూటర్లే మనకు కనపడతాయి.

ఒకకోణం నుంచి చూస్తే ఔషధాల తయారీలో భారతీయ కంపెనీల ఆధిపత్యం కనపడుతుంది. 65--75శాతం మార్కెట్ వాటాతో అగ్రభాగాన ఉన్నాయి. బహుళజాతి కంపెనీలు మిగతా వాటాను పంచుకుంటున్నాయి. జనరిక్ డ్రగ్స్‌ను, వాక్సిన్లను పెద్దఎత్తున తయారుచేయగలగటంలో భారతీయ కంపెనీలు అసాధారణ సామర్థ్యాన్ని సంపాదించాయి. ఇది దేశ అవసరాలను పెద్దఎత్తున తీర్చటంతో పాటు విదేశాలకూ చౌకగా వాటిని ఎగుమతి చేయటానికి బాగా తోడ్పడింది. అయితే మౌలిక పరిశోధనలతో, కొత్త ఫార్ములాల ఆవిష్కరణలతో, సంపూర్ణ పేటెంట్ హక్కులతో తయారుచేసే మందుల్లో భారతీయ కంపెనీలు బాగా వెనుకబడే ఉన్నాయి. కొలెస్ట్రాల్, డయాబిటీస్, రక్తపోటుకు డాక్టర్లు రాసే మందులనూ, వివిధ ఇన్ఫెక్షన్లను తగ్గించటానికి వాడే యాంటీబయాటిక్స్‌నూ పరిశీలిస్తే మనకు పరిస్థితి అర్థమవుతుంది. వీటిల్లో దాదాపుగా అన్నీ వేరే దేశాల్లో అభివృద్ధి అయినవే ఉన్నాయి. అత్యవసరంగా మనం వాడే 100 మందులను తీసుకుంటే అందులో 1--5 వరకూ మాత్రమే మనం సొంత పరిశోధనతో ఇక్కడ అభివృద్ధి చేసుకున్నాం. ఈ పరిణామాల కోణంలో మన ఆర్థిక వ్యవస్థను స్వదేశీ, విదేశీ అని గిరిగీసి చూసుకుంటే పరిస్థితి అంతా ఆశాజనకంగానే కనిపించదు. చాలా కీలకరంగాల్లో మన అడుగులు.. చేరాల్సిన గమ్యంతో పోల్చితే తక్కువే పడ్డాయి.

## పోక్సో కేసు నిందితుడిని 9 రోజులు దాచిపెట్టిందెవరు?: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: పోక్సో కేసు విషయంలో బండి భగీరథ్‌ను కాపాడేందుకు సీఎం రేవంత్‌రెడ్డి, కేంద్రమంత్రి బండి సంజయ్ కుమ్మక్కయ్యారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (ఖు=) ఆరోపించారు. 2034 వరకు తానే ముఖ్యమంత్రి అంటున్న రేవంత్.. కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి మళ్లీ ఎన్నికలకు సిద్ధమవ్వాలని సవాల్ విసిరారు. తాము కూడా రాజీనామా చేస్తామన్నారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ధాన్యం కొనుగోళ్లు, బండి భగరథ్ కేసు సహా వివిధ అంశాలపై కేటీఆర్ మాట్లాడారు.

"రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లు జరగడం లేదని రైతులే కాదు.. కాంగ్రెస్ కార్యకర్తలు కూడా ధర్నాలు చేస్తున్నారు. సీఎం సొంత నియోజకవర్గంలోనూ రైతులు నిరసన తెలిపారు. రాష్ట్రంలో 35 శాతానికి మించి ధాన్యం కొనుగోళ్లు జరగలేదు. ఏ విషయంలోనూ ప్రభుత్వానికి ప్రణాళిక లేకుండా పోయింది. కొనుగోలు కేంద్రాల్లో చనిపోయిన రైతులు దాదాపు 10 మంది ఉన్నారు. 45 డిగ్రీల ఎండలో రైతులు పడిగాపులు కాస్తున్నారు. శనివారం జరిగే క్యాబినెట్ సమావేశంలో ఈ అంశమే ప్రధాన అజెండాగా ఉండాలి. ప్రభుత్వం ఎంత ధాన్యం కొనుగోలు చేసిందో శ్వేతపత్రం విడుదల చేయాలి. పోక్సో కేసులో నిందితుడిని 9 రోజులు దాచిపెట్టిందెవరో చెప్పాలి. సామాన్యుడైతే పోలీసులు ఊరుకుంటారా? నిందితుడిని నిందితుడిగానే చూడాలి" అని కేటీఆర్ అన్నారు.

## బీఆర్‌ఎస్ ప్రభుత్వం రాగానే ఫ్యూచర్‌సిటీని రద్దు చేస్తాం:

మొదటిపేజీ తరువాయి

బీఆర్‌ఎస్ ప్రభుత్వం రాగానే ఫ్యూచర్‌సిటీని రద్దు చేస్తామని మాజీ మంత్రి హరీశ్‌రావు (ఖుతీఅంష్ర ఖుశీ) అన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. "కేంద్ర పర్యావరణశాఖ ఫార్మాసిటీకే అనుమతిచ్చింది. డీవియేషన్ ఉంటే రైతుల భూములు వెనక్కి ఇవ్వాలని చట్టంలో ఉంది. ఫార్మాసిటీ కంటిన్యూ చేస్తున్నామని రేవంత్ సర్కార్ కోర్టుకు చెప్పింది. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం డ్రామా చేస్తోంది. ఫ్యూచర్ సిటీ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తోంది. 75 శాతం ఫార్మాసిటీ.. 25శాతం మిగతావి ఉండాలని చూశాం. ఈ ప్రభుత్వం 75శాతం వ్యాపారం, 25 శాతమే ఫార్మా ఉండేలా చేస్తున్నారు. మేం అధికారంలోకి వచ్చాక ఫార్మాసిటీని రీస్టోర్ చేస్తాం. ఫార్మాసిటీ వస్తే లక్షలాది మందికి ఉద్యోగాలు వస్తాయని ప్రారంభించాం. ఈ ప్రభుత్వం ఏం చేసినా నడవదు.. కోర్టులో నిలబడదు" అని హరీశ్‌రావు అన్నారు.

## 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

ఈ బ్యాంకర్ల సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, స్పెషల్ చీఫ్ సెక్రెటరీ దాన కిషోర్, ౹÷నాన్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ౹÷నాన్స్ - ఎ÷-లానింగ్ సెక్రెటరీ గౌరవ్ ఉప్పల్, ఆర్బీఐ రీజనల్ డైరెక్టర్ చిన్మయ మోహన్, ఎస్బీఐ సీజీఎం నీలేష్ ద్వివేది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. 20147 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా నిలిపేందుకు ప్రజా ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తోందని డిప్యూటీ సీఎం స్పష్టంగా చెప్పారు. రాష్ట్రంలో బ్యాంకుల మొత్తం డిపాజిట్లు దాదాపు రూ.9.43 లక్షల కోట్లకు చేరుకోవడం, అడ్వాన్సులు రూ.12.34 లక్షల కోట్లకు చేరుకోవడం గొప్ప విషయమని చెప్పారు. రాష్ట్రం 130.78 శాతం క్రెడిట్-డిపాజిట్ నిష్పత్తితో ముందుకు సాగడం అద్వితీయ విషయని ఆయన చెప్పారు. వ్యవసాయ రుణాల విషయంలో లక్ష్యాలను మించి బ్యాంకులు రుణాలు ఇవ్వడం సంతోషకరమని అన్నారు. రూ.1,65,297 కోట్ల లక్ష్యానికి గాను రూ.1,68,401 కోట్ల వ్యవసాయ రుణాలు పంపిణీ చేసి 101.88 శాతం సాధించడం గర్వించదగ్గ విషయంగా చెప్పారు. వ్యవసాయం తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక. రైతులు, పాడి రైతులు, మత్స్యకారులు మరియు అనుబంధ రంగాలకు కిసాన్ క్రెడిట్ కార్డు సహా వివిధ పథకాల ద్వారా బ్యాంకులు అందిస్తున్న మద్దతు అభినందనీయం అని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం పారిశ్రామిక రంగంలో దేశంలోనే అత్యంత వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఒకటని డిప్యూటీ సీఎం చెప్పారు. ఈ నేపథ్యంలో బ్యాంకులు సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలు, మహిళ, దళిత, గిరిజన యువ పారిశ్రామికవేత్తలకు రుణాల పంపిణీపై బ్యాంకులు మరింత దృష్టి పెట్టాలని అన్నారు. విద్యార్థులకు ఇచ్చే రుణాల విషయంలో బ్యాంకులు మరింత సానుకూల దృక్పథంతో ముందుకు రావాలని ఆయన చెప్పారు. విద్యార్థులకు ఇచ్చే రుణాలు యువతపై మనం పెట్టే భవిష్యత్ పెట్టుబడి అని ఆయన చెప్పారు. సంక్షేమం-అభివృద్ధి రెండింటిని జోడెడ్లుగా పరుగులు తీయగలవని ప్రజాప్రభుత్వం చేతల్లో నిరూపించిందని అన్నారు. సమగ్రాభివృద్ధి, రైతు సంక్షేమం, మహిళా సాధికారత, ఉపాధి సృష్టి పట్ల మా ప్రభుత్వం కట్టుబడి ఉందని మరోసారి ఆయన పునరుద్ఘాటించారు. నేడు ప్రపంచమంతా పునరుత్పాదక ఇంధనరంగంపై దృష్టి సారిస్తోందన్నారు. అందులో భాగంగా ప్రజాప్రభుత్వం కూడా సౌరశక్తి విభాగంలోస్థిరమైన ప్రగతిని సాధిస్తోందన్నారు. సౌరశక్తి ప్రాజెక్టులు, రూఫ్‌టాప్ సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు మరియు ఇతర పర్యావరణ అనుకూల కార్యక్రమాలకు బ్యాంకులు చురుగ్గా రుణ సహాయం అందించాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. సామాజిక భద్రత,

బీమా పథకాల పరిధిలోకి రాష్ట్ర ప్రజలను తీసుకురావాలన్నారు. బ్యాంకులు కేవలం డబ్బు డిపాజిట్ చేసే, రుణాలు ఇచ్చే ఆర్థిక సంస్థలుగానే కాకుండా, రాష్ట్ర వ్యూహాత్మక అభివృద్ధి భాగస్వాములుగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ప్రజల డబ్బు అంతా బ్యాంకులకే చేరుతుంది, కాబట్టి ఆ నిధులను ఏ రంగాల అభివృద్ధికి రుణాలుగా ఇస్తున్నామనేది చాలా ముఖ్యం. రాష్ట్ర ఆర్థిక వృద్ధికి, ఉపాధికి ఏ రంగం ఎక్కువ దోహదపడుతుందో ఆలోచించి బ్యాంకులు వ్యూహాత్మకంగా రుణాలు అందించాలన్నారు.

ప్రజాప్రభుత్వం 2047 ఆర్థిక సంవత్సరం నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది పెద్ద కల. తెలంగాణ ప్రస్తుత వృద్ధి రేటు చూస్తుంటే ఇది ఖచ్చితంగా సాధ్యమేనని స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశ సగటు వృద్ధి రేటు 8.2? గా ఉంటే, తెలంగాణ వృద్ధి రేటు 10.7 శాతంతో దూసుకుపోతోందని చెప్పారు. దేశ సగటు తలసరి ఆదాయం ?2.1 లక్షలుగా ఉంటే, తెలంగాణ తలసరి ఆదాయం ?4.18 లక్షలతో దేశంలోనే అగ్రగామిగా ఉందని ఉప ముఖ్యమంత్రి గర్వంగా ప్రకటించారు. తెలంగాణ ప్రజాప్రభుత్వం మూసీ నది పునరుజ్జీవనం, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం అత్యంత వేగంగా పూర్తి చేయడంకూడా ప్,ధాన లక్ష్యాలుగా నిర్దేశిరచుకుని ముందుకు సాగుతోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. తెలంగాణలో వేగంగా పట్టణీకరణ జరుగుతోందని అన్నారు. ఈ నేపథ్యంలో సేవల రంగాని అధిక అవకాశాలు ఉంటాయని ఆయన చెప్పారు. హిళా ఆర్థిక సాధికారత కోసం రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల వడ్డీ లేని రుణాలు రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచుతున్నట్లు ఈ సందర్భంగా చెప్పారు. ఈ సంవత్సరం హైదరాబాద్ నగరంలో మహిళా సంఘాలకు రుణ పంపిణీ యుద్ధప్రాతిపదికన దృష్టి సారించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. హైదరాబాద్ నగరం మహిళలకు వ్యాపార రంగంలో, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల్లో ఎదగడానికి ఎన్నో అవకాశాలను ఇస్తోందని చెప్పారు. నగరంలోని మురికివాడల్లోని యువ మహిళా పారిశ్రామికవేత్తలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. రాష్ట్రంలో త్వరలోనే అనేక ఇండస్ట్రియల్ హబ్‌లు, క్లస్టర్లను తీసుకువస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి వెల్లడించారు. ఇందులో భాగంగా ఫార్మా, ఫ్యాబ్ సిటీ, స్టీల్, లెదర్, టెక్స్‌టైల్ వంటి వివిధ రంగాలను డిజైన్ చేస్తున్నట్లు చెప్పారు. దీని ద్వారా జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు.

## 24 రాజ్యసభ స్థానాలకు ఎన్నికల షెడ్యూల్ విడుదల

మొదటిపేజీ తరువాయి

**ఏపీలో నాలుగు స్థానాలకు..**

ఏపీ నుంచి ప్రస్తుతం రాజ్యసభలో ప్రాతినిధ్యం వహిస్తున్న పిల్లి సుభాష్ చంద్రబోస్, ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, పరిమళ్ నత్వానీ, సానా సతీష్‌ల పదవీ కాలం జూన్ 26న ముగియనుంది. దీంతో ఏపీలోని నాలుగు స్థానాలకు జూన్ 18న ఎన్నికలు జరగనున్నాయి.

## 'వాయుఅస్త్ర' ప్రయోగం విజయవంతం

మొదటిపేజీ తరువాయి

లాయిటరింగ్ మ్యూనిషన్ అంటే ఆత్మాహుతి డ్రోన్లు అని అర్థం. మానవరహిత వైమానిక ఆయుధాలైన ఇవి ఆకాశంలో తిరుగుతూ ఉంటాయి. ఏదైనా లక్ష్యాన్ని గుర్తించిన వెంటనే దానిపై విరుచుకుపడతాయి. పోఖ్రాన్‌లో జరిగిన తొలి ప్రయోగంలో 'వాయుఅస్త్ర-1' (ఖుఎబ౼ూర్‌తీఖు-1) దాదాపు 10 కిలోల వార్‌హెడ్‌లను మోసుకెళ్లిందని నిబే లిమిటెడ్ పేర్కొంది. తొలి ప్రయత్నంలోనే 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న తన లక్ష్యాన్ని ఇది ఛేదించిందని వెల్లడించింది. లక్ష్యాన్ని టార్గెట్ చేసి మధ్యలోనే విరమించుకోవడం లేదా తిరిగి మళ్లీ ఎటాక్ చేసే సామర్థ్యం కూడా దీనికి ఉన్నట్లు తెలిపింది. ఇజ్రాయెల్ లాయిటరింగ్ మ్యూనిషన్ టెక్నాలజీ ఆధారంగా దీన్ని తయారుచేసినట్లు పేర్కొంది. రాత్రిపూట నిర్వహించిన ప్రయోగంలో తన ఇన్‌ఫ్రారెడ్ కెమెరాను ఉపయోగించి లక్ష్యాలను కచ్చితత్వంతో ఛేదించినట్లు తెలిపింది. ఉత్తరాఖండ్ వద్ద నిర్వహించిన పరీక్షలో 'వాయు అస్త్ర-1' 90 నిమిషాలకు పైగా గాల్లోనే తిరుగుతూ.. 14,000 అడుగుల కంటే ఎక్కువ ఎత్తులో ఉన్న లక్ష్యాలను విజయవంతంగా ధ్వంసం చేసినట్లు తెలుస్తోంది.

## ఆస్కార్ స్థాయి నటుడు జగన్

మొదటిపేజీ తరువాయి

సందర్భంగా గండికోట నిర్వాసితులకు న్యాయం చేస్తామని మంత్రి లోకేశ్ హామీ ఇచ్చారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దుతామని భరోసా ఇచ్చారు. రాబోయే రోజుల్లో జమ్మలమడుగుకు అనేక పరిశ్రమలు వస్తాయని తెలిపారు. రాయలసీమ స్టీల్ ఎ÷-లాంట్‌ను 2029 నాటికి పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. కష్టకాలంలో పసుపుజెండాకు అండగా నిలబడిన వ్యక్తి భూపేశ్ రెడ్డి అని మంత్రి ప్రశంసించారు. ఆయనకు మాటలు తక్కువ.. చేతలు ఎక్కువని కొనియాడారు. జమ్మలమడుగు జోష్ అదిరిపోయిందని.. గండికోటను, టీడీపీని ఎవరూ టచ్ చేయలేరని మంత్రి లోకేశ్ తేల్చి చెప్పారు.

## పాస్టర్ అభినయ్ వ్యవహారం వెనుక ఎవరున్నారో తేలుస్తాం: అనిత

మొదటిపేజీ తరువాయి

విశాఖ: పాస్టర్ అభినయ్ దర్శన్ వ్యవహారంపై ఏపీ హోంమంత్రి అనిత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశంలో విచారణ కొనసాగుతోందని చెప్పారు. కుట్ర లేకపోతే అభినయ్ దర్శన్ కడప నుంచి అల్లూరి జిల్లాకు రావాల్సిన అవసరం ఏముందని మంత్రి ప్రశ్నించారు. ఆయన గిరిజనులను నమ్మించి పాస్టర్ అవతారం ఎత్తారని విమర్శించారు. అభినయ్ వ్యవహారంలో ఎవరెవరు ఉన్నారనేది త్వరలో బయటపడుతుందని చెప్పారు. ఆయన్ను కస్టడీకి తీసుకొని విచారణ చేస్తామని తెలిపారు. కడపకు చెందిన అభినయ్ దర్శన్‌పై అల్లూరి సీతారామరాజు జిల్లా జీకేవీధి మండల పరిధిలో దాడి, హత్యాయత్నం జరిగాయనే ప్రచారమంతా కట్టుకథేనని ఇటీవల పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. దీని వెనుక కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వమంతా ఆయనదేనని నిగ్గుతేలింది. తన కారుపై దాడి చేసినట్లు, తనను చంపేందుకు ప్రయత్నించినట్లు కొందరు వ్యక్తులతో అభినయ్ దర్శన్ నటింపజేసి, ఆ దృశ్యాల్ని చిత్రీకరించారు. వాటిని ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, యూట్యూబ్ తదితర సామాజిక మాధ్యమాల్లో వ్యాప్తిచేసి, తనపై హత్యాయత్నం జరిగిందంటూ అభినయ్ పెద్ద ఎత్తున ప్రచారం చేసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై బురద చల్లాలనే కుట్రలో భాగంగా ఈ డ్రామాను రక్తికట్టించారు. పోలీసులు దర్యాప్తు చేయడంతో 24 గంటల్లోనే గుట్టు రట్టైంది.

## అమరావతిలో అభివృద్ధి చూసి జగన్‌కు భయం మొదలైంది: మంత్రి అచ్చెన్నాయుడు

మొదటిపేజీ తరువాయి

అమరావతి: వైకాపా పాలనలో జగన్ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని మంత్రి అచ్చెన్నాయుడు విమర్శించారు. రాష్ట్రాన్ని గాడిలో పెట్టడం చంద్రబాబుకు సాధ్యం కాదనుకున్నారని, ప్రజల్లో విశ్వాసం పొందలేరని జగన్ భావించారని అన్నారు. ఎవరి ఊహకూ అందని విధంగా చంద్రబాబు సమర్థ నాయకత్వం అందిస్తున్నారని, గత రెండేళ్లుగా ఊహించని విధంగా రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతున్నందునే సంక్షేమం, అభివృద్ధిపై జగన్ మాట్లాడలేదని అన్నారు. రాష్ట్రానికి, దేశానికి చంద్రబాబు రోల్ మోడల్‌గా నిలుస్తున్నారని చెప్పారు.

"అమరావతిలో అభివృద్ధి చూసి జగన్‌కు భయం మొదలైంది. వచ్చే ఎన్నికల్లో జగన్‌కు 11 సీట్లు కూడా రావు. తన తాత, తండ్రి, బాబాయి మరణాలకు చంద్రబాబు కారణమని జగన్ అన్నారు. తాను చేసిన వ్యవహారాలన్నీ చంద్రబాబు చేసినట్టు జగన్ చెప్పారు. ఇలాంటి వ్యక్తులు పుడతారని ముందే గ్రహించి 'అపరిచితుడు' చిత్రం తీశారు. రాజారెడ్డిని చంపినట్టు జగన్ చెబుతున్నారు. రాజారెడ్డిని ఎందుకు చంపారు, ఏవిధంగా చంపారో ప్రజలకు బాగా తెలుసు. జగన్ క్రూరత్వం, వైఎస్ఆర్ అరాచకాలు, రాజారెడ్డి దమనకాండ చాలా మందికి తెలియదు. చర్చ చేపట్టడం ద్వారా జగన్ కుటుంబ నేపథ్యం అందరికీ తెలిసింది. రాజారెడ్డిని చంపిన వ్యక్తులను తాను ఏమీ చేయలేదని జగన్ చెప్పారు. మీ తాత హత్యలో ఉన్నవారిని మీ తండ్రి మిగల్చలేదు. ఆస్తులు ధ్వంసం చేశారు.. బుల్డోజర్లతో ఇళ్లన్నీ కూల్చారు. మిగిలింది పార్థసారధిరెడ్డి మాత్రమే.. ఆయన ఊతకర్రతో నడుస్తున్నారు" అని అచ్చెన్నాయుడు తెలిపారు.

## జగన్ మావిగన్ పేరుతో మభ్యపెడుతున్నారు:

మొదటిపేజీ తరువాయి

పత్తికొండ గ్రామీణం: మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి గడిచిన ఐదేళ్లలో అమరావతిని నాశనం చేయడమే కాకుండా.. ప్రస్తుతం మావిగన్ పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారని గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. శుక్రవారం పత్తికొండ తెదేపా కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని అన్ని విధాలుగా భ్రష్టు పట్టించిన వైకాపా.. ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేక పోతున్నారన్నారు. గొడ్డలి పార్టీ నాయకుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాల్సిన బాధ్యత తెదేపా శ్రేణులపై ఉందన్నారు.

# ఫోటోగ్రాఫర్ కరుణాకర్ కుటుంబానికి అండగా సమ్మి గౌడ్ ఫౌండేషన్..

- 100 కిలోల బియ్యాన్ని తక్షణ సాయంగా అందించిన సమ్మి గౌడ్ చిలువేరు
- సమ్మిగౌడ్ సేవలు వెలకట్టలేనివి - ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్..
- ప్రజల కోసం పరితపించే నాయకుడు సమ్మిగౌడ్ - దండు శ్రీను, వెంకట్ కన్నా

**మహాబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 22 మహాబూబబాద్ జిల్లా**

కేసముద్రం మున్సిపాలిటీలోని అమీనాపురం ఎస్సీ కాలనీకి చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్ ఇనుముల కర్ణాకర్ ఇటీవల అనారోగ్యంతో కన్నుమూయడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. కొద్ది రోజుల క్రితం బ్రెయిన్‌లో నరాలు చిట్లి రక్తస్రావం కావడంతో ఆయనను చికిత్స నిమిత్తం నిమ్స్ హాస్పిటల్ కు



తరలించగా,చికిత్స పొందుతూ మృతి చెందారు..ఆయనకు భార్య సుజాత, కుమారుడు షాన్, కుమార్తె రక్షిత ఉన్నారు.

ఈ విషాద వార్త ను స్థానిక మిత్రులు వెంకట్ కన్నా, దండు శ్రీను ,కేసముద్రం ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ మిత్రులు సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గారి కి విషయం తెలియజేయగా వెంటనే స్పందించిన మృతుడి కుటుంబ సభ్యులను స్వయంగా పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఫోటోగ్రాఫర్‌గా ఎన్నో సంవత్సరాలుగా ప్రజల జీవితాల్లోని మధుర జ్ఞాపకాలను తన కెమెరాలో బంధించిన కర్ణాకర్ మరణం ఎంతో బాధాకరమన్నారు మంచి మనసున్న వ్యక్తిని కోల్పోవడం సమాజానికి తీరని లోటని పేర్కొన్నారు. సమ్మిగౌడ్ ఫౌండేషన్ ఎల్లప్పుడూ ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉంటుందని, ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. మృతుడి కుటుంబానికి ధైర్యం చెబుతూ ఫౌండేషన్ తరపున తక్షణ సహాయం కింద ఒక క్వింటాల్ బియ్యాన్ని కుటుంబానికి అందించారు..భవిష్యత్ లో కరుణాకర్ పిల్లల చదువుల కోసం అండగా ఉంటానని తెలియజేసారు..ఈ సందర్భంగా వెంకట్ కన్నా, శ్రీను, ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ వారు మాట్లాడుతూ సొంత మనుషులే పట్టించుకోని ఈ రోజుల్లో కొన్ని సంవత్సరాలుగా సమ్మన్నా సహాయం కావాలి అంటే తనకు ఉన్నదాంట్లో భాధిత కుటుంబాలకు సహాయం చేసే సేవలు ఈ సమాజం లో వెల్లకట్టలేనివి అని, అయన మిత్రులుగా గర్వపడుతున్నామని, విషయం తెలియజేయగానే స్పందించి సహాయ చేసిన సమ్మిగౌడ్ కి కృతజ్ఞతలు తెలియజేసారు..ఈ కార్యక్రమంలో దండు శ్రీను, కళ్లెం శ్రీను, జన్ను కట్టయ్య, చంటి, శరత్, భాస్కర్, కరుణాకర్, శ్యామ్, అనిల్, కృష్ణ, రాజేందర్ కుమార్, అభిలాష్, సుశీల, యాకమ్మ, స్వర్ణలత, రమ, సరిత, బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు

# కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని త్వరితగతిన పూర్తిగా కొనుగోలు చేయాలి

- ధాన్యాన్ని కొనుగోలు చేయని పక్షంలో హైవేలో ధర్నా చేసి హైవేని దిబ్బంధం చేస్తాం
- రెండు మూడు రోజుల్లో వర్షాలు పడితే రైతుల పరిస్థితి ఏంటి?
- బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అధికారులతో సమీక్ష నిర్వహించి ధాన్యం కొనుగోలు ఎలా చేయాలని వివరించాం
- మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**

బీబీనగర్:-వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని,హమాలీలు లేకపోవడం,లారీలు రాకపోవడం, కళ్ళలలో ధాన్యం అలాగే నిలిచిపోవడంతో,బీబీనగర్ మండల కేంద్రంలోని పోచంపల్లి చౌరస్తా వద్ద,రైతులకు మద్దతుగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి,మాజీ జిల్లా అధ్యక్షులు కంచర్ల





రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ...గత వారం క్రితం మండలంలోని ఐకెపి సెంటర్లు తిరిగాము,కుప్పల ధాన్యం అలాగే ఉండడంతో మండలంలోని, ఒక్క రెండు మూడు రోజులలో ధాన్యాన్ని కొనుగోలు చేయకపోతే ఆందోళన కార్యక్రమం బీఆర్ఎస్ పార్టీ తరపున హెచ్చరికలు చేశాము.అయినా ఇప్పటివరకు కళ్ళలో ధాన్యం ఉండడంతో,బీబీనగర్ మండల కేంద్రం పోచంపల్లి చౌరస్తా వద్ద రాస్తారోకో నిర్వహించాము.అధికారులు, స్థానిక ఎమ్మెల్యే,రైతులపై ఇలాంటి వివక్ష ఎందుకు చూపిస్తున్నారని,గత రెండు రోజుల క్రితం రుద్రవెల్లి గ్రామంలో ఐకెపి సెంటర్ సందర్శించి భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 30 తారీఖు వరకు కళ్ళల్లో ప్రతి గింజలు కొంటామని ప్రకటించారు.కానీ ఇప్పటివరకు ఎలాంటి కొనుగోలు కానీ,లారీలను కళ్ళలోకి పంపించడం లేదని ఆయన తెలిపారు.ఈ రెండు మూడు రోజుల్లో వర్షాలు పడితే రైతుల పరిస్థితి ఏంటి? రైతు అహర్నిశలు కష్టపడి కొనుగోలు సెంటర్ తెస్తే,ఇక్కడ అధికారులు మిల్లర్ కుమ్మక్కై,రైతులను ఉరిగోస పెడుతున్నారు.గతంలో బిఆర్ఎస్ పార్టీ అధికారం ఉన్నప్పుడు,అధికారులతో సమీక్ష నిర్వహించి,ధాన్యం ఎలా కొనుగోలు చేయాలని వివరించాం.ఇప్పుడు అధికారుల సమీక్ష లేదు,నాయకులు సమీక్ష లేదు,ఇది భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే బాధ్యత.ఈ రెండు మూడు రోజులలో,కళ్ళల్లో ఉన్న ధాన్యాన్ని, కొనుగోలు చేయాలి లారీలు ఎత్తి పంపించాలి.లేనిపక్షంలో బీబీనగర్ లోని హైవే లో ధర్నా చేసి హైవేని దిబ్బంధం చేస్తామని మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎరుకల సుధాకర్ గౌడ్,మాజీ మండల రైతు బంధు సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి,మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గాదె కవిత నరేందర్ రెడ్డి,జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి,ప్రజా ప్రతినిధులు,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.

# పోలీస్ అధికారులతో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు

- గంజాయి విక్రయాలు, రవాణా, వినియోగంపై కఠిన నిఘా కొనసాగించాలి
- జిల్లా ఎస్పీ డా.శబరీష్, ఐపీఎస్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 22**






మహబూబాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఎస్పీ
డా.శబరీష్, ఐపీఎస్ జిల్లా పరిధిలోని పోలీస్ అధికారులతో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ప్రజా భద్రత అంశాలపై సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి మరియు ఇతర మాదక ద్రవ్యాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గంజాయి విక్రయాలు, రవాణా, వినియోగంపై కఠిన నిఘా కొనసాగించాలని సూచించారు. హోటళ్లు, లాడ్జిలు, అనుమానాస్పద ప్రాంతాల్లో తరచూ తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. నకిలీ విత్తనాలు నకిలీ ఎరువులు విక్రయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. రైతులను మోసం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.

రాత్రి పూట పటిష్టమైన నైట్ పట్రోలింగ్ నిర్వహించాలని, ప్రతి పట్రోలింగ్ అధికారి తప్పనిసరిగా పాయింట్ బుక్స్‌ను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. పట్రోలింగ్ విధుల్లో నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు.

పెండింగ్ కేసులు, అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులపై అధికారులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. కేసుల దర్యాప్తు వేగవంతంగా పూర్తి చేసి నేరస్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో శాంతియుత వాతావరణం నెలకొనేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. మత సామరస్యాన్ని కాపాడే విధంగా అప్రమత్తంగా ఉండాలని, సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు, వదంతులు వ్యాప్తి చెందకుండా కఠిన నిఘా ఉంచాలని ఆదేశించారు. ప్రజలు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించి అసత్య సమాచారాన్ని నమ్మవద్దని సూచించారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రజల్లో ట్రాఫిక్ నిబంధనలపై చైతన్యం కల్పించాలని తెలిపారు. ప్రజలను సరైన మార్గంలో నడిపించే బాధ్యత పోలీసులపై ఉందని, ప్రతి పోలీస్ అధికారి ప్రజలకు ఆదర్శంగా ఉండే విధంగా విధులు నిర్వహించాలని ఎస్పీ సూచించారు.

జిల్లాలో ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచే విధంగా క్రమశిక్షణ, బాధ్యతతో పని చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# నిజామాబాద్ ములమలుపు వద్ద ప్రమాదాల నివారణకు భద్రతా చర్యలు

**జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ ప్రతినిధి మే 22**





కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలోని ఎల్లమ్మ గుడి వెనుక ఉన్న ప్రమాదకర ములమలుపు రోడ్డుపై తరచూ రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో ప్రయాణికులకు హెచ్చరికలు అందించేలా భద్రతా బోర్డులు ఏర్పాటు చేశారు చందుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ కె రవీందర్ సూచనలతో మండల ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నేడు ఈ కార్యక్రమం నిర్వహించారు
సేవాభావంతో ముందుకొచ్చిన మండల వాసి సహకారంతో ఏర్పాటు చేసిన ఈ బోర్డులను స్థానిక యువత గ్రామ ప్రజలు అభినందించారు ఈ సందర్భంగా సి ఐ రవీందర్ మాట్లాడుతూ వాహనదారులు అతి వేగానికి దూరంగా ఉండి జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని తమ కుటుంబాలను గుర్తుంచుకొని రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని సూచించారు ఇలాంటి సేవా కార్యక్రమాల్లో యువత ముందుండాలని కోరారుఈ కార్యక్రమంలో మండల ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి కానిస్టేబుల్ జగన్ యూత్ లీడర్ చల్ల జితేందర్ రెడ్డి నిజామాబాద్ ఉప సర్పంచ్ లంబ రాజు యాదవ్ మండల యువత శ్రీకాంత్ గౌడ్ గణేష్ తదితరులు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# వరి రైతులను పట్టించుకోని అధికారులు

**జనసముద్రం న్యూస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి కండ్లే శ్రావణ్ కుమార్**





ఖానాపూర్ నియోజకవర్గంలోని దస్తరాబాద్ మండల్ గోడిసేర్యాల్ గ్రామంలో గత 20 రోజుల క్రితం తీసుకొచ్చిన వరి ధాన్యాన్ని తూకం వేసే క్రమంలో హమాలీలు లేక రైతులే వద్ద బస్తాలలో నింపుకుంటున్నారు అప్పటినుండి ఇప్పటివరకు 20 రోజుల నడుస్తున్న అక్కడ దాదాపుగా 15000 బస్తాలు బీట్లలోనే నిలిచిపోయాయి వర్షకాలం ముంచుకొస్తుందని రైతులు ఎంత ఇబ్బందులు పడి అధికారులు దృష్టికి తీసుకెళ్లిన ఇదిగో తీసుకువెళ్దాం అదిగో తీసుకువెళ్దాం అంటూ అధికారులు కాలయాపన చేస్తున్నారు ఇప్పటికైనా నిర్మల్ జిల్లా కలెక్టర్ దస్తురాబాద్ రెవెన్యూ తాసిల్దార్ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి లారీలను పంపి బీట్లలో నిల్వ ఉన్న వరి ధాన్యాన్ని తీసుకెళ్లి రైతులను ఆదుకోవాలని వారు జిల్లా కలెక్టర్ .రెవెన్యూ తాసిల్దారు కోరుతున్నారు

# అప్రమత్తతతో ఆస్తి నష్టం తప్పించిన గొలిపెల్లి సంపత్

**ప్రజల పక్షాన నిలిచిన సర్పంచ్‌కు అభినందనలు**

**ఎల్కతుర్తి, మే 22 (జనసముద్రం)**



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని దండేపల్లి గ్రామ పరిధిలో నైనేని ఆంజనేయరావు వ్యవసాయ పొలం వద్ద, చర్చ్ సమీపంలో ప్రమాదవశాత్తు ఒక్కసారిగా మంటలు చెలరేగాయి.ఎండల తీవ్రత, వడగాడ్పు ప్రభావంతో మంటలు వేగంగా వ్యాపిస్తూ పక్కనే ఉన్న పొలాలు, గడ్డి వాములకు ముప్పుగా మారాయి. దీంతో స్థానికులు వెంటనే అగ్నిమాపక శాఖ సిబ్బందికి సమాచారం అందించారు.అయితే ఫైర్ ఇంజన్ సకాలంలో చేరకపోవడంతో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారే అవకాశాన్ని గుర్తించిన దండేపల్లి గ్రామ సర్పంచ్ గొలిపెల్లి సంపత్ వెంటనే అప్రమత్తమయ్యారు. గ్రామ పంచాయతీకి చెందిన నీటి ట్యాంకర్‌ను సంఘటనా స్థలానికి తరలించి సహాయక చర్యలు ప్రారంభించారు.సర్పంచ్ గొలిపెల్లి సంపత్ స్వయంగా అక్కడే ఉండి, స్థానిక యువకులు, గ్రామస్తుల సహకారంతో ట్యాంకర్ పైపు ద్వారా నీటిని చల్లిస్తూ మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఆయన సమయస్ఫూర్తి, చురుకైన చర్యల వల్ల మంటలు మరింత విస్తరించకుండా నిలువరించడంతో పాటు భారీ ఆస్తి నష్టం తప్పిందని గ్రామ ప్రజలు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామస్తులు సర్పంచ్ గొలిపెల్లి సంపత్ సేవలను అభినందిస్తూ, అత్యవసర పరిస్థితుల్లో ప్రజల పక్షాన నిలిచే నాయకుడిగా ప్రశంసలు కురిపించారు.

# ఎల్కతుర్తి మండల కేంద్రానికి రూ.30 లక్షల నిధులు మంజూరు

**మంచినీటి సమస్య పరిష్కారానికి నిధులు**
**పొన్నం ప్రభాకర్‌కు కాంగ్రెస్ నేతల కృతజ్ఞతలు**

**ఎల్కతుర్తి మే 22(జనసముద్రం)**



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో మంచినీటి సమస్యలు లేకుండా ఉండేందుకు రూ.30 లక్షల నిధులు మంజూరు చేయించిన హుస్నాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు శనిగరపు స్వరూప, శనిగరపు వెంకటేష్ మాట్లాడుతూ సంక్షేమ సారథిగా, అభివృద్ధి ప్రదాతగా మంత్రి పొన్నం ప్రభాకర్ ఎల్కతుర్తి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడారు. గ్రామ ప్రజలకు మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి నిరంతర మంచినీటి సరఫరా అందేలా చర్యలు చేపట్టడం అభినందనీయమన్నారు .గ్రామపంచాయతీకి నిధులు కేటాయించేందుకు ప్రతిపాదనలు పంపిన ఎల్కతుర్తి గ్రామ సర్పంచ్ మునిగడప లావణ్య శేషగిరి, ఉప సర్పంచ్ గుడిశాల రాజన్న, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు మరియు మిషన్ భగీరథ అధికారులకు కూడా ధన్యవాదాలు తెలిపారు.

# మధ్యవర్తిత్వం ద్వారా కలిసిన దాంపత్య జీవితం

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 22**



మహబూబాబాద్ లో
వివాహం జరిగిన కొన్ని రోజులకే భార్య భర్తల మధ్య తలెత్తిన ఘర్షణల కారణంగా దూరంగా ఉంటున్న వారు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మధ్యవర్తిత్వం ద్వారా కలిశారు.

మధ్యవర్తిత్వం న్యాయవాదులు తెలిపిన వివరాలు ప్రకారం. కేసముద్రం మండలానికి చెందిన ఎల్లోరి చరిత – ఫిలిప్ లకు కొన్ని సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నారు. తదనంతరం భార్యాభర్తల మధ్య చిన్నచిన్న మనస్పర్థలు కారణంగా భార్య భర్త పై వరకట్న వేధింపుల కేసు నమోదు చేసింది. కేసు మహబూబాబాద్ మెజిస్ట్రేట్ కోర్టులో పెండింగ్ లో ఉండగా, ఇరుపక్షాల మధ్య సయోధ్య కుదిరే అవకాశాన్ని గమనించిన మెజిస్ట్రేట్ కృష్ణ తేజ్ ఈ వివాదాన్ని మధ్యవర్తిత్వ కేంద్రానికి పంపించడం జరిగింది. మధ్యవర్తిత్వ న్యాయవాదు లు ఇరుపక్షాల కుటుంబ సభ్యులకు మరియు దంపతులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. మధ్యవర్తిత్వ న్యాయవాదుల కృషి తో మరియు ఇరుపక్షాల న్యాయవాదు ల సమక్షంలో దంపతులు కలిసి ఉండేందుకు అంగీకరించడంతో సమస్య పరిష్కారమైంది.

# మహిళలకు సెల్ఫ్ ఎంప్లాయ్మెంట్ పై అవగాహన సదస్సు నిర్వహించిన సర్పంచ్ బింగి అలివేలు మంగ శ్రీనివాస్

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**



బీబీనగర్ మండల పరిధిలోని గూడూరు గ్రామపంచాయతీలో మహిళ సాధికారతే లక్ష్యంగా,మహిళలందరికీ తెలంగాణ ప్రభుత్వ యువజన సేవల సంస్థ (డిపార్ట్మెంట్ ఆఫ్ యూత్ సర్వీస్ గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ).సెట్విన్ మేడిపల్లి కోఆర్డినేటర్ వనజతో స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ఫర్ సేల్ ఎంప్లాయ్మెంట్ అంశాల మీద మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించిన గూడూరు గ్రామ సర్పంచ్ బింగి అలివేలుమంగ శ్రీనివాస్.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జాన సత్యనారాయణ,పాలకవర్గ సభ్యులు కసగోని అరుణ,బింగి లావణ్య,బాల ప్రసాద్,అంకర్ల శ్రీనివాస్, మహిళా మహిళా సంఘాల ప్రతినిధులు,వి బి కే లు,గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్లలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్వహణ

**జన సముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ ప్రతినిధి మే 22**

సిరిసిల్ల పట్టణంలోని సాయి మణికంఠ ఫంక్షన్ హాల్‌లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లాస్థాయి సభ శుక్రవారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ జిల్లా ఎస్పీ మహేష్ బీ గితే పాల్గొన్నారు ఈ సందర్భంగా ఇందిరమ్మ చీరలు కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేయడంతో పాటు దివ్యాంగులకు బ్యాటరీ ట్రై సైకిళ్లు ఉపాధి హామీ అధికారులకు కంప్యూటర్లు అందజేశారు జిల్లాలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా అమలు చేస్తున్నామని సిరిసిల్ల మరమగ్గాల పరిశ్రమకు కోటి చీరల ఆర్డర్లు కేటాయించినట్లు ఆది శ్రీనివాస్ తెలిపారు వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లు ఆకట్టుకున్నాయి.



# మత్తు పదార్థాల నిర్మూలనకు తొర్రూర్ పట్టణంలో ప్రత్యేక తనిఖీలు

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 22 మహబూబాబాద్**

జిల్లా ఎస్పీ డా.శబరీష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు తొర్రూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. నార్కోటిక్స్ జాగిలం "మ్యాక్స్" మరియు డాగ్ హ్యాండ్లర్ శివరాజ్ సహాయంతో తొర్రూర్ ఎస్ఐ అంజలి, పోలీస్ సిబ్బంది కలిసి ట్రాన్స్‌పోర్ట్ కేంద్రాలు, పాన్ షాపులు, కిరాణా దుకాణాలు మరియు ఇతర అనుమానాస్పద ప్రాంతాలలో విస్తృత తనిఖీలు చేపట్టారు.



మత్తు పదార్థాల అమ్మకం, కొనుగోలు, రవాణా మరియు వినియోగాన్ని అరికట్టేందుకు ఈ తనిఖీలు నిర్వహించినట్లు ఎస్. ఐ తెలిపారు. పాన్ షాపులు, కిరాణా దుకాణాల యజమానులకు 18 సంవత్సరాల లోపు పిల్లలకు గుట్కా, టొబాకో ఉత్పత్తులు, సిగరెట్లు మరియు ఇతర మత్తు పదార్థాలు విక్రయించరాదని స్పష్టమైన సూచనలు ఇచ్చారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ సందేశం.....

యువత మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాల వ్యసనం వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా కుటుంబాలు మరియు సమాజంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలనకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు కొనసాగిస్తోందని పేర్కొన్నారు.

ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి అనుమానాస్పద వ్యక్తులు, చట్టవిరుద్ధ కార్యకలాపాలు లేదా మత్తు పదార్థాల అక్రమ రవాణాపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ కోరారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణను అందరి భాగస్వామ్యంతో అమలు చేయాలి,

**●మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 22, 2026:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక మంచిర్యాల జిల్లా స్థాయి సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి గణపతి, ముఖ్య ప్రణాళిక అధికారి పాపయ్య, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, చెన్నూర్, బెల్లంపల్లి, క్యాతనపల్లి మున్సిపల్ చైర్ పర్సన్లు పద్మ, స్వాతి, సంధ్యారాణి లతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయడం జరుగుతుందని తెలిపారు. రెండు పడక గదుల ఇండ్లను అర్హత మేరకు లబ్ధిదారులకు లాటరీ పద్ధతిన పారదర్శకంగా కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన లబ్ధిదారులకు కేటాయించడం జరుగుతుందని, త్వరలో ప్రభుత్వం 2వ విడత ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. పింఛనుదారుల జీవన ప్రామాణికరణ ప్రక్రియ కొనసాగుతుందని, నూతన పింఛన్ల కొరకు ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గృహజ్యోతి పథకంలో అర్హులైన లబ్ధిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని, ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆర్థికంగా ఎదిగేందుకు వివిధ వ్యాపార రంగాలలో రుణ సదుపాయం కల్పించి ప్రోత్సహించడం



జరుగుతుందని, జిల్లా కేంద్రంలో ఇందిరా మహిళ శక్తి భవన్ నిర్మాణ పనులు పూర్తయ్యాయని, త్వరలోనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందించి చౌక ధరల దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, అర్హులైన వారు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా రైతు భరోసా, రైతు బీమా పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతుందని, వ్యవసాయ సాగు ఉత్పత్తులకు మద్దతు ధర నిర్ణయించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి కొనుగోలు చేయడం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. సన్న రకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అదనంగా రైతులకు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన లబ్ధిదారులు నిర్మించుకున్న ఇండ్లకు దశల వారీగా బిల్లుల చెల్లింపులు జరుగుతున్నాయని, ఎవరికైనా బిల్లులు పెండింగ్ లో ఉన్నట్లయితే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువస్తే చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని, నిరుపేదలు గౌరవంగా జీవించడం కోసం ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తుందని తెలిపారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకంలో అర్హులైన లబ్ధిదారులకు నగదు అందించడం జరుగుతుందని తెలిపారు. వేసవిలో ప్రజలకు త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిరంతరం సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, నీటి సరఫరా లో ఏదైనా సమస్య ఉన్నట్లయితే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. విద్య రంగ అభివృద్ధి దిశగా ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాలల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని, ప్రాథమిక పాఠశాల నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు ఉదయం అల్పాహారం పథకం త్వరలో ప్రారంభించడం జరుగుతుందని, పిల్లలలో పోషకాహార లోపాన్ని



నియంత్రించేందుకు ఈ పథకం అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని దండేపల్లి, చెన్నూర్ మండలం సోమనపల్లి, బెల్లంపల్లి మండల కేంద్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను మంజూరు చేసి ఒక్కొక్క పాఠశాల 200 కోట్ల రూపాయల నిధులతో పనులు పురోగతిలో ఉన్నాయని, ఈ పాఠశాలల ద్వారా విద్యార్థులకు మరింత మెరుగైన, సౌకర్యవంతమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరికి బీమా సదుపాయం కల్పించేలా ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, దివ్యాంగుల సంక్షేమంలో భాగంగా దివ్యాంగులకు మోటరైజడ్ వాహనాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వ్యవసాయంలో పంట మార్పిడి విధానము ద్వారా కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించి వ్యాపార, వాణిజ్య పంటలతో పాటు కూరగాయల సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని, ఈ అంశాలపై రైతు వేదికల ద్వారా రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో బస్తీ దవాఖానాలు, ఆరోగ్య ఉప కేంద్రాలు, ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రి, ప్రభుత్వ వైద్య కళాశాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని, ప్రజల సౌకర్యార్థం జిల్లా కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించి పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని, ఆయా ప్రాంతాలలో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. జిల్లా సర్వతోముఖాభివృద్ధికి సమిష్టిగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన విబిజి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలి

**●మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తిరిగి పునరుద్ధరించాలి**

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**

బీబీనగర్:-మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ కేంద్ర ఎన్డీఏ ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన విబిజి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పిస్తూ రోజు కూలి 600 రూపాయలు పెంచాలని రెండుసార్లు ఫోటో తీసే విధానంను రద్దు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.శుక్రవారం రోజున వెంకిర్యాల గ్రామంలో ఉపాధి హామీ పథకం లో పనిచేస్తున్న పని ప్రదేశంలో జరిగిన ఉపాధి కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘాలు వామపక్ష పార్టీల పోరాట ఫలితంగా 2005లో పార్లమెంట్లో చట్టం చేసి 2006 నుండి జాతీయ గ్రామీణ ఉపాధి పథకం అమలులోకి వచ్చిందన్నారు.నేడు కేంద్రంలో ఉన్న బిజెపి



ప్రభుత్వం చట్టాన్ని సక్రమంగా అమలు చేయకుండా బడ్జెట్ లో కేటాయించిన నిధులను దారి మళ్లిస్తూ క్రమక్రమంగా నిర్వీర్యం చేసే కుట్ర చేసిందని,అందులో భాగంగానే ఇటీవల కాలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరు మారుస్తూ విబిజి రాంజీ చట్టాన్ని తీసుకొస్తుందన్నారు.ఈ నూతన చట్టంలో ఉపాధి హామీ కూలీలను క్రమంగా పనులకు దూరం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం 40% వాటాను కేంద్ర ప్రభుత్వానికి చెల్లించాలని కుట్రపూరితమైన విధానాన్ని తీసుకొచ్చింది ఈ విధానంతో రాష్ట్ర ప్రభుత్వాలు 40 శాతం నిధులు చెల్లించని పక్షంలో కూలీలకు పనులు దొరికే పరిస్థితులు లేకుండా చేస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు.మరోవైపు పని ప్రదేశంలో ఉదయం ఒకసారి,మరో నాలుగు గంటల తర్వాత రెండవ సారి ఫోటో తీసే విధానాన్ని తీసుకొచ్చి వ్యవసాయ కూలీలకు ఈ పని పట్ల అపహాస్యం కలిగించే విధంగా బిజెపి నేతృత్వంలో కొనసాగుతున్న కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు.నూతన విబిజి రామ్ జి చట్టాన్ని ప్రభుత్వం వెంటనే రద్దుచేసి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తిరిగి పునరుద్ధరించాలని అదేవిధంగా బడ్జెట్ లో కేటాయింపులు సక్రమంగా విడుదల చేయాలని,సంవత్సరానికి 200 రోజులు పని దినాలను కల్పిస్తూ రోజు కూలీ 600 రూపాయలకు పెంచాలని,పనిముట్లు గడ్డపార,పార,తట్ట,గొడ్డలి లను కూలీలందరికీ ఇవ్వాలని,తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 12,000 రూపాయలు వెంటనే అమలు పరచాలని,కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విబిజీ రాంజీ చట్టాన్ని ఉపసంహరించుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మాజీ జిల్లా కమిటీ సభ్యులు బండారు శ్రీరాములు,ధర్నాబోయిన రాజమణి,యాకరి సమంత,జవాజి కమల,చిర్ర జంగమ్మ,నాశబోయిన యాదమ్మ,మాదారం అనిల్,మంద నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# నరకంగా మారిన రాత్రి ప్రయాణం కళ్ళు పోతున్నాయి

**జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల రూరల్ ప్రతినిధి మే 22**

ప్రమాదాలకు ప్రధాన కారణం ఎల్ఈడీ లైట్లు
సగం లైట్ స్టిక్కర్ నిబంధన జాడలేదు

రాత్రి 7గంటల తరువాత వాహనాలు నడపాలంటే భయమేస్తోంది ఎదురొచ్చే వాహనాల ఏల్ ఈ డీ లైట్స్ వల్ల కళ్లు కనిపించకుండపోతున్నాయికొత్తగా వచ్చే వాహనాలు కొత్తగా ఎల్ఈడి లైట్స్ తో వస్తున్నాయి ఆర్టీవో అధికారుల పర్యవేక్షణ కరువు నియంత్రణ జాడ ఎక్కడ లేదు

గతం లో వాహనాల హెడ్ లైట్ కు సగం వరకు బ్లాక్ స్టిక్కర్ ఉండాలి అన్న నిబంధన ఉండేది అసలు ఆ రూల్ వుందో తీసేసారో కూడా తెలియట్లేదు ఎల్ఇడి లైట్ ల వలన ఎదురుగా వచ్చే వాహనాలు కనబడక కళ్ళు మసకబారి ఏమీ కనపడకుండా పోయి ప్రమాదాలు జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి కనుక సంబంధిత అధికారులు వాహనాల హెడ్ లైట్స్ ల కు వస్తున్న ఏల్ ఈ డి లైట్స్ గురించి చర్య తీసుకొని కనీసం హెడ్ లైట్ల కు సగం వరకు బ్లాక్ స్టిక్కర్ కానీ బ్లాక్ పెయింట్ కానీ వేయాలనే రూల్ ను



పునరుద్ధరించాలి అని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రీ ప్రైమరీ స్కూల్స్ ను అంగన్వాడి కేంద్రాలకే అప్పగించాలి

**●దాసరి పాండు తెలంగాణ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు**

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**

భువనగిరి:-రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న ప్రైమరీ స్కూల్ లను అంగన్వాడి కేంద్రాలకు అప్పగించాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు దాసరి పాండు అన్నారు.శుక్రవారం రోజున సీఐటీయు ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రాలకు పీ ప్రైవేట్ స్కూలును అప్పగించాలని స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ ఈ పి నూతన ఎడ్యుకేషన్ పాలసీ పేరుతో అంగన్వాడి కేంద్రాలను నిర్వీర్యం చేయడానికి చూస్తున్నదని ఇప్పటికే అంగన్వాడి కేంద్రాల సొంత భవనాలు లేక ఉన్నదాంట్లో సౌకర్యాలు లేక అంగన్వాడి టీచర్లకు ఆయాలకు జరుగుతున్న ధరలకు అనుకూలంగా వేతనాలు చెల్లించకపోగా ఇన్సూరెన్స్ సౌకర్యం రిటైర్మెంట్ బెనిఫిట్ లాంటి సౌకర్యాలు కల్పించకపోగా కార్మిక చట్టాలు అమలు చేయకపోగా మీ ప్రైమెరీ స్కూల్ తీసుకొచ్చి అంగన్వాడి కేంద్రాలను నిర్వీర్యం చేయడంకి చూస్తున్నదని ఇప్పటికే పని చేస్తున్న పని చేస్తున్న



అంగన్వాడి టీచర్లను ఇబ్బంది పెట్టే విధంగా ఉన్నదని రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చే కంటే ముందు అన్ని సమస్యలు పరిష్కారం చేస్తామని గత ప్రభుత్వం పట్టించుకోలేదని,కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక చట్టాలు చట్టాలు కనీస వేతనాలు ఖాళీ పోస్టులు భర్తీ చేస్తామని అంగన్వాడి కేంద్రాల్లో అనేక సౌకర్యాలు కల్పిస్తామని అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్వాడి కేంద్రాల్లో సీసీ కెమెరాలు పెట్టి అంగన్వాడి టీచర్లను ఆయాలను ఇబ్బంది పెట్టడం జరుగుతుందని,ఇచ్చిన మాటలు ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదని ఇప్పటికైనా చిత్తశుద్ధితో ఆలోచించి ప్రీ ప్రైమరీ స్కూళ్లను అంగన్వాడి కేంద్రాలకు అప్పగించి అంగన్వాడి టీచర్లను అప్పగించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సిలువేరు రామకుమారి,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ,నాయకులు వనం రాజు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యాన్ని నిబంధనల ప్రకారం నిల్వ చేయాలి,





**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 22, 2026:**

రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి కొనుగోలు చేస్తున్న కేటాయించిన ప్రకారం గోదాములు, రైస్ మిల్లులలో నిబంధనల ప్రకారం నిల్వ చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ మండలం కేంద్రంలో గల స్టేట్ వేర్ హౌస్ కార్పొరేషన్ గోదామును మండల తహసిల్దార్ సంతోష్ తో కలిసి సందర్శించి ధాన్యం నిల్వ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు, గోదాములకు తరలించాలని తెలిపారు. గోదాములకు తరలించిన ధాన్యం దిగుమతిలో ఆలస్యం లేకుండా వేగంగా పూర్తి చేయాలని, అవసరం మేరకు హమాలీల సంఖ్యను పెంపొందించుకోవాలని తెలిపారు.

జైపూర్ మండలం ముదిగుంటలో గల బి. ఎస్.వై. రైస్ మిల్, ఇందారంలో గల వరలక్ష్మి రైస్ మిల్ లను జైపూర్ మండల తహసిల్దార్ వనజ రెడ్డి తో కలిసి సందర్శించి ధాన్యం ప్రక్రియను పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల నుండి తరలించిన ధాన్యాన్ని వేగంగా దిగుమతి చేసుకోవాలని, లారీలు వేచి ఉండకుండా తిరిగి పంపించాలని, ఈ క్రమంలో అవసరమైన అమాలిన సంఖ్య పెంపొందించుకోవాలని తెలిపారు. రైస్ మిల్లర్లకు నిర్దేశించిన లక్ష్యాలను త్వరగా పూర్తి చేసే విధంగా కృషి చేయాలని తెలిపారు. టేకుమట్ల లోగల బాలాజీ గోదాం, కుందారంలో గల అన్నపూర్ణ రైస్ మిల్ గోదామును సందర్శించి ధాన్యం నిల్వ ప్రక్రియ త్వరగా ప్రారంభించాలని నిర్వాహకులకు సూచించారు.

అనంతరం హాజీపూర్ మండల కేంద్రంలో గల గాయత్రి రైస్ మిల్ ను తహసిల్దార్ పుష్పలతతో కలిసి పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యం ప్రక్రియ నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. సి. ఎం. ఆర్. లక్ష్యాలను వేగంగా పూర్తిచేసేలా రైస్ మిల్లుల యజమానులు అధికారుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాలిక విద్యను ప్రోత్సహించిన మహనీయుడు భాగ్యరెడ్డి వర్మ,

**●జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 22, 2026 :**

దళితుల బాలబాలికల విద్యను ప్రోత్సహించిన మహనీయుడు భాగ్యరెడ్డి వర్మ అని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భాగ్యరెడ్డి వర్మ జయంతి కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి హనుమంతరెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, సంబంధిత శాఖల అధికారులతో కలిసి హాజరై భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి చాత రాజుల దుర్గ ప్రసాద్, మాట్లాడుతూ దళిత బాల బాలికల విద్యను ప్రోత్సహించారని తెలిపారు. సంఘసంస్కర్తగా దళిత బాలికల పాఠశాలలను స్థాపించి వారి అభ్యున్నతికి కృషి చేశారని తెలిపారు. సాహిత్యం, హరికథలు, ఉపన్యాసాల ద్వారా ప్రజలలో చైతన్యం తీసుకువచ్చారని, బాల్య వివాహాలు, దేవదాసి, జోగిని వంటి దురాచారాలను నిర్మూలించడం కోసం కృషి చేశారని తెలిపారు. మహనీయుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని, మహానుభావులు చూపిన ఆదర్శనీయ మార్గదర్శకాలు ప్రతి ఒక్కరూ ఆచరిస్తూ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా

- మత్తు పదార్థాలు, బాల్యవివాహాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలి,
- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్ ఐఏఎస్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 22**




మహబూబాబాద్ జిల్లా లో
పంట మార్పిడి విధానం ద్వారా రైతులకు అధిక లాభాలు, సేంద్రీయ వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించాలి,
ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిలో రాష్ట్రంలో మహబూబాబాద్ జిల్లా 6వ స్థానం
మక్కజొన్న, వరిధాన్యం కొనుగోలు తరలింపులో రికార్డు స్థాయిలో జిల్లా,
ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వచ్చిన పెన్షన్ దరఖాస్తులన్నీ పరిశీలించి సిద్ధంగా ఉన్నాము,7540 స్వయం సహాయ బృందాలకు వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ
జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పీఎస్ఆర్ కన్వెన్షన్ హాలులో ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి ప్రజా పాలన సమావేశం ఇన్చార్జి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్. హాజరయ్యారు, ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ... ఆలపించి, ముఖ్యమంత్రి గారి సందేశం చదివి వినిపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు..
సభా ప్రాంగణం లో రెండు పడకల గదుల నిర్మాణం, ఆయిల్ పామ్, వ్యవసాయ, పరిశ్రమలు వైద్య ఆరోగ్యశాఖ, ఇండియన్ రెడ్ క్రాస్, చేనేత వస్త్రాల, తదితర శాఖల ఆధ్వర్యంలో స్టాల్స్ ను ఏర్పాటు చేశారు, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు జిల్లాలో అమలు, జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యల పరిష్కారం పై చర్చ ప్రస్తుతం అలాగే నూతన పథకాలు 99 రోజుల యాక్షన్ ప్లాన్ అమలు చేస్తున్న విధానంపై సమావేశం కొనసాగింది..
మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు చేరువగా పాలన అందించడానికి క్షేత్రస్థాయిలో జవాబుదారితనం పారదర్శకత తో కూడిన మెరుగైన పాలనను ప్రజా అభిప్రాయానికి ప్రత్యేకించి నిరుపేద అణగారిన వర్గాల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజలకు సామాజిక న్యాయ ఆర్థిక సాధికారిక లక్ష్యంగా జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సేవలు అందించడం జరుగుతుందన్నారు,
ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక దరఖాస్తులు డిజిటలైజ్ చేసి సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వం నుండి ఆదేశాలు రాగానే మంజూరుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు,
ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిలో రాష్ట్రంలో జిల్లా ఆరవ స్థానంలో ఉందని, మిగిలిన లక్ష్యాలను వెంటనే పూర్తి చేయుటకు సిద్ధంగా ఉన్నామన్నారు,
రాష్ట్రంలో 10వ తరగతి పరీక్షా ఫలితాలలో ఐదవ స్థానంలో జిల్లా ఉందని, ఇంటర్మీడియట్ , వృత్తివిద్య కోర్సులపై ప్రత్యేక దృష్టి పెట్టి ముందుకు సాగుతామని అన్నారు,
స్వీయ గణన, ఇండ్ల గణన సర్వేలు జిల్లా ప్రణాళిక ప్రకారం సర్వే కొనసాగుతుందని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా తమ వివరాలను ఇవ్వాలని కోరారు, ఎస్ఐఆర్ మ్యాపింగ్లో వేగంగా జరుగుతుందని కలెక్టర్ తెలిపారు,
పంట మార్పిడి విధానం పై రైతులకు అవగాహన కల్పించాలని, ఇతర వాణిజ్య పంటలు పామ్ ఆయిల్, తప్పు దినుసులు, సేంద్రీయ వ్యవసాయం, ఎరువులు, సెరికల్చర్, హార్టికల్చర్, పంటలపై రైతులకు అధిక లాభాలు వస్తాయని ఆ దిశగా రైతులు ముందుకు సాగాలన్నారు,
యూరియా అధిక వాడకం వలన భూమి సారవంతం కోల్పోయి రైతులకు నష్టం కలుగుతుందని, నానో యూరియా సేంద్రియ ఎరువులు వాడాలన్నారు,
జిల్లాలో గంజాయి డ్రగ్స్ మత్తుపదార్థాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకొని స్పెషల్ టీంలలో ఏర్పాటు చేయడం జరిగిందని, యువత బానిసలు కాకుండా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు, మత్తు పదార్థాల అమ్మకం నిలువలపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు,
బాల్య వివాహాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకొని జిల్లా స్పెషల్ టీం నిరంతరం నిఘా పెట్టడం జరిగిందని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు,
ఆడపిల్లలను ఉన్నత చదువులు చదివిస్తే మంచి ఉద్యోగాలు వస్తాయని, తద్వారా కుటుంబ పోషణ బాధ్యతలు చూసుకోవడం జరుగుతుందని అన్నారు అందుకే ఆడపిల్లలకు ఆర్థిక స్వేచ్ఛ ఇవ్వాలని తెలిపారు,
జిల్లాలో నిరుద్యోగం పెరిగిపోయిందని ప్రతి ఒక్కరికి స్కిల్ డెవలప్మెంట్ ద్వారా శిక్షణ ఇప్పించి ఉద్యోగాలు కల్పించడం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అందులో భాగంగానే జిల్లాలో సుమారు 6వేల మంది నిరుద్యోగులు తమ దరఖాస్తులను ఉపాధి కల్పన అధికారి దగ్గర నమోదు చేసుకున్నట్లు తెలిపారు,
పదవ తరగతి పూర్తి అయిన వెంటనే వృత్తి విద్యా శిక్షణ తరగతులలో చేరి ఉపాధి పొందాలని తెలిపారు,
డిఆర్డిఏ ఆధ్వర్యంలోని 562 కోట్ల 11 లక్షలు 6వేల931 మంది, మెప్మా 97 కోట్లు 33 లక్షల 48వేలు 609 సంఘాలకు వడ్డీ లేని రుణాలను మంజూరు చేయడం జరిగింది.
మహబూబాబాద్ జిల్లా అన్ని పారామీటర్లలో ముందంజలో ఉందని మరింత అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని కలెక్టర్ కోరారు
ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్, (ఇన్చార్జి) అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పిడి హౌసింగ్ జెడ్పి సీఈవో పురుషోత్తం,మహబూబాబాద్, తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారులు క్రిష్ణవేణి, గణేష్, డీఎస్పీ తిరుపతిరావు, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, మహబూబాబాద్, డోర్నకల్, కేసముద్రం, మరిపెడ మున్సిపల్ చైర్పర్సన్లు, జిల్లాలోని అన్ని విభాగాల అధికారులు, స్వయం సహాయక బృందాలు, జిల్లాలోని అందరూ ఎంపీడీవోలు, తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# మీకోసం నేనున్నా-పేదలకు మంత్రి నారాయణ బరోసా

- మరోసారి మానవత్వం చాటుకొన్న మంత్రి నారాయణ .
- ఢిల్లీలో ఉన్నా పేద కుటుంబానికి అండగా నిలిచి దాతృత్వం చాటుకున్న మంత్రి.
- పుట్టెడు దుఃఖంలో ఉన్న గిరిజన కుటుంబానికి కొండంత ధైర్యం ఇచ్చిన మంత్రి .
- జాకీర్ హుస్సేన్ నగర్ యువకుడి మృతికి సంతాపం.

**నెల్లూరు, మే 22, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**



రాష్ట్రపురపాలక పట్టణాభివృద్ధి శాఖా మాత్యులు డాక్టర్ పొంగూరు నారాయణ మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు.కొడుకుని కోల్పోయి పుట్టెడు దుఃఖం లో ఉన్న పేదకుటుంబానికి చేయూతనందించి పెద్దలొడుకులా నిలిచాడు.మీకోసం నేనున్నా అంటూ కొండంత అండగా నిలిచి పేద తల్లితండ్రుల బతుకుకు భరోసా కల్పించారు.
వివరాల్లోకి వెళితే నెల్లూరు నగరంలోని 3వ డివిజన్ జాకీర్ హుస్సేన్ నగర్ గిరిజన కాలనీకి చెందిన యాదగిరి నాగేంద్ర (24) అనే యువకుడు రెండురోజుల క్రితం అకాల మరణం చెందాడు.చేతికందివచ్చిన కొడుకును మృత్యువు కబళించటంతో ఆ నిరుపేద కుటుంబం పుట్టెడు దుఃఖంలో మునిగిపోయింది. కొడుకుని కోల్పోయి, జీవనోపాధి కరువై తల్లడిల్లుతున్న తల్లిదండ్రుల విషయాన్ని స్థానిక నాయకులు మంత్రి నారాయణ దృష్టికి తీసుకెళ్లారు. అత్యవసర అధికారిక పనుల నిమిత్తం ఢిల్లీలో ఉన్న మంత్రి నారాయణ సమాచారం అందిన వెంటనే స్పందించి తన పెద్ద మనసును చాటుకున్నారు.ఇంటిపట్టునే ఉండి జీవనోపాధి పొందేందుకు ఇస్త్రీ బండి కావాలని ఆ కుటుంబం కోరిన వెంటనే ఏమాత్రం ఆలస్యం చేయకుండా తక్షణమే వారికి ఇస్త్రీ బండిని కొనుగోలు చేసి అందజేయాలని నెల్లూరులోని తన కార్యాలయ సిబ్బందిని ఆదేశించారు. మంత్రి నారాయణ ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన నాయకులు మామిడాల మధు, ఆదినారాయణ రెడ్డి, కొమరి విజయమ్మ, కాకర్ల గోవర్ధన్, కమలాకర్, శైలజ, కృష్ణ, మల్లికార్జున, మస్తాన్ తదితరులు బాధిత కుటుంబానికి ఇస్త్రీ బండిని పంపిణీ చేసి ధైర్యం చెప్పారు.ఎక్కడ ఉన్నా నెల్లూరు ప్రజల కష్టాలపైనే మంత్రి నారాయణ దృష్టి ఉంటుందని, పేదల కష్టాలు తీర్చేందుకు ఆయన ఎప్పుడూ ముందుంటారని స్థానిక నాయకులు కొనియాడారు. త్వరలోనే ఆయన స్వయంగా వచ్చి ఆ కుటుంబాన్ని పరామర్శిస్తారని ఈ సందర్భంగా నేతలు పేర్కొన్నారు.

# కార్పోరేట్ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ,

- జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 22, 2026:**



2026-27 విద్యా సంవత్సరానికి గాను కార్పోరేట్ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. 10 తరగతి వార్షిక పరీక్షలలో 7.0 సి జీ.పి.ఏ. ఆపై మార్కులు సాధించి కార్పొరేట్ (ఇంటర్) కళాశాలలలో ప్రవేశం పొందగోరు జిల్లాకు చెందిన ఎస్. సి./ ఎస్.టి./ బి.సి./ మైనారిటీ, దివ్యాంగ విద్యార్థులు ఆన్ లైన్ లో ఝఝఝ.వశ్రీఖఅస్త్రుఋఝవఝూఖం.స్త్రశీజ.అఅ వెబ్ సైట్ లో ఈనెల 20వ తేదీ నుండి జూన్ 5వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని, 10వ తరగతి మెరిట్ ఆధారంగా సి.జి.జి. ద్వారా ప్రవేశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు మీ- సేవ నుండి పొందిన ఆదాయ, కుల, నివాస ధ్రువీకరణ పత్రాలు, 5 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, మొబైల్ నెంబర్, ఈ -మెయిల్ ఐడి, 10వ తరగతిలో 7, ఆపైన గ్రేడ్ పాయింట్ (400 పైన) మార్కులు కలిగిన విద్యార్థులు మార్కుల మెమో, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బి.ఎ. ఎస్./ హెచ్.పి.ఎస్. విద్యార్థులు పాఠశాల/ సంబంధిత జిల్లా అధికారి ద్వారా మ్యాపింగ్ చేసుకోవాలని, సి.బి.ఎస్.సి. విద్యార్థులు జిల్లా అధికారి ద్వారా 10వ తరగతి వివరాలు నమోదు చేసుకోవాలని, సర్టిఫికెట్ (4వ తరగతి నుండి 10వ తరగతి వరకు తెలంగాణలో చదివి ఉండాలి), వసతి గృహ బోనఫైడ్ సర్టిఫికెట్ (ప్రభుత్వ ఎస్. సి./ ఎస్.టి./ బి.సి. వసతి గృహ విద్యార్థులు మాత్రమే) కలిగి ఉండాలని తెలిపారు. ఇతర వివరాల కోసం జిల్లా షెడ్యూలు కులాల అభివృద్ధి శాఖ కార్యాలయంలో సంప్రదించాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# 115వ జాతీయ అవార్డు అందుకోనున్న డా. షేక్ మహబూబ్ వలి

- హుబ్లీలో ఈనెల 30న నేషనల్ ప్రిస్టేజ్ అవార్డు ప్రదానం

**మార్కాపురం, మే 22 (జన సముద్రం న్యూస్)**



GLOBAL RESEARCH AND FOUNDATION
Invitation
NATIONAL PRESTIGE AWARDS 2026
Dr. Mahaboobvali Shaik

ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలికి మరో అరుదైన గౌరవం దక్కింది. గ్లోబల్ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రదానం చేసే "నేషనల్ ప్రిస్టేజ్ అవార్డు"కు ఆయన ఎంపికయ్యారు. ఈ నెల 30న కర్ణాటక రాష్ట్రంలోని హుబ్లీ నగరంలో నిర్వహించే కార్యక్రమంలో ఈ అవార్డును ప్రదానం చేయనున్నారు. ఇది ఆయన అందుకుంటున్న 115వ జాతీయ అవార్డు కావడం విశేషం.
సామాజిక సేవా కార్యక్రమాల్లో విశేష సేవలందిస్తున్న డా. మహబూబ్ వలి ఇప్పటివరకు 114 అవార్డులు, 22 గౌరవ డాక్టరేట్లు అందుకున్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనేక పురస్కారాలు ఆయనను వరించాయి.
ప్రస్తుతం వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా జాతీయ ఉపాధ్యక్షులుగా, ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ చైర్పర్సన్గా కొనసాగుతున్నారు. అదేవిధంగా సివిల్ పబ్లిక్ వెల్ఫేర్ సర్వీస్, కరప్షన్ ఫ్రీ ఇండియా, భారతీయ కిసాన్ యూనియన్ (అమర్ టికేత్), స్వర్ణిం భారత్ సమాజ్ కళ్యాణ్ ఫౌండేషన్, యోగదనం దానం సాహరా సమితి సంస్థలకు ఏపీ రాష్ట్ర అధ్యక్షులుగా సేవలందిస్తున్నారు.
రాజకీయ, సామాజిక రంగాల్లో చురుకుగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న డా. మహబూబ్ వలికి ఈ అవార్డు రావడం పట్ల పలువురు నాయకులు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

# బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కుంజా సంతోష్ నియామకం

**జన సముద్రం న్యూస్ మే 22: బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.**




BHARATIYA JANATA PARTY- TELANGANA
Dr.ShyamprasadMukherjiBhavan, Kattelamandi, HYD-500 001
040-24653535 fax: 040-24653929, email: bjptsonline@gmail.com
Date: 22.05.2026

Press Release

S.T. Morcha State Committee

As instructed by Sri N. Ramchander Rao, Ex.MLC, BJP State President, the S.T. Morcha State Office Bearers and State Executive Members are hereby announced.

| # | Designation | Name | District |
|---|---|---|---|
| 1 | Vice President | Dr. Biloji Naiak | Nizamabad |
| 2 | Vice President | Mohan Rathod (Retd. IRS) | Adilabad |
| 3 | Vice President | Bhukya Shyamsunder | Khammam |
| 4 | Vice President | Hanmanthu Naik | Ranga Reddy Urban |
| 5 | Vice President | Bhukya Naresh | Yadadri Bhongir |
| 6 | Vice President | Kudimetha Thirupathi | Komarambhim Asifabad |
| 7 | General Secretary | Banavath Sailal Naik | Nagar Kurnool |
| 8 | General Secretary | Kunja Santhosh Kumar | Bhadradri Kothagudem |
| 9 | Secretary | Bhukya Ravi Naik | Bhadradri Kothagudem |
| 10 | Secretary | Rupavath Mahesh, (OU) | Mahankali Secunderabad |
| 11 | Secretary | Banoth Prabhas Naik | Mahabubabad |
| 12 | Secretary | Anusha Naik Banoth | Suryapet |
| 13 | Secretary | Munavath Pandu | Ranga Reddy Rural |
| 14 | Secretary | Guguloth Srikanth | Karimnagar |
| 15 | Treasurer | C.S. Madhusudhan | Hyderabad Central |
| 16 | Media Convenor | Ganesh Modi | Nagar Kurnool |
| 17 | Media Co-Convenor | Banoth Jyothi | Hyderabad Central |
| 18 | Social Media Convenor | Jarpulavath Vishal Naik | Bhagyanagar Malakpet |
| 19 | Social Media Co- Convenor | Kethavath Surender | Mahabubnagar |
| 20 | IT Convenor | Vaibhav Islavath | Nagar Kurnool |
| 21 | IT Co-Convenor | Shiva Naik | Mahabubnagar |
| 22 | Office Secretary | Barmavath Ramesh | Hyderabad Central |
| 23 | Office Jt.Secretary | Padithya Naik | Medchal Urban |
| 24 | Tour & Monitoring Convenor | Tambala Ravi | Bhadradri Kothagudem |
| 25 | Tour & Monitoring Co-Convenor | Bhuvaneswari | Ranga Reddy Urban |

భారతీయ జనతా పార్టీ సంస్థాగత నిర్మాణ బలోపేతంలో భాగంగా, భద్రాచలం పట్టణానికి చెందిన బీజేపీ నాయకులు శ్రీ కుంజా సంతోష్ను బీజేపీ ఎస్టీ మోర్చా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించారు.మాజీ ఎమ్మెల్యే శ్రీమతి కుంజా సత్యవతి కుమారుడైన కుంజా సంతోష్, గత తొమ్మిది సంవత్సరాలుగా బీజేపీలో చురుకుగా పనిచేస్తూ సామాజిక, రాజకీయ కార్యక్రమాల్లో విశేష పాత్ర పోషిస్తున్నారు. 2017లో బీజేపీలో ప్రారంభమైన ఆయన రాజకీయ ప్రస్థానంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువ మోర్చా కార్యదర్శిగా, భద్రాచలం బీజేపీ మీడియా ఇంచార్జీగా, అనంతరం ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా వివిధ బాధ్యతలు నిర్వర్తించారు.ఈ సందర్భంగా కుంజా సంతోష్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వచ్చిన బాధ్యతను కేవలం పార్టీ పదవిగా కాకుండా గిరిజన సమస్యలను రాష్ట్ర స్థాయిలో బలంగా వినిపించే అవకాశంగా తీసుకుంటానని తెలిపారు.కేంద్ర ప్రభుత్వ సహకారంతో రవాణా, పరిపాలనా సౌలభ్యాల దృష్ట్యా ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్లో ఉన్న ఐదు గ్రామ పంచాయతీలను తిరిగి భద్రాచలం నియోజకవర్గంలో విలీనం చేసే అంశంపై కృషి చేస్తానని పేర్కొన్నారు. అలాగే భద్రాచలం మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్న గుత్తికోయల అభివృద్ధి, సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్రంలో ఎస్టీ హోదా కల్పించే అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తానని తెలిపారు.ఇప్పటి వరకు స్థానిక స్థాయిలో ప్రజా సమస్యలపై పోరాటం చేశామని, ఇకపై రాష్ట్ర స్థాయిలో భద్రాచలం మరియు గిరిజన ప్రాంతాల గొంతుకగా పనిచేస్తానని తెలిపారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలి,

**మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 22, 2026:**




రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. శుక్రవారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలో గల వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదామును జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, మండల తహసీల్దార్ మల్లికార్జున్, అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు ప్రక్రియ, ధాన్యం నిల్వలు, రవాణా ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని, గోదాంలో ధాన్యం తరలింపులో జాప్యం జరుగుతుండటంతో పాటు హమాలీల సమస్యపై కార్మికులు, రైతుల నుండి ఫిర్యాదులు, హమాలీల కొరత కారణంగా ధాన్యం అన్లోడింగ్, లోడింగ్ పనులు ఆలస్యమవుతున్న నేపథ్యంలో కార్మిక శాఖ అధికారులతో ఫోన్లో మాట్లాడి అవసరమైన హమాలీలను తక్షణమే ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. గోదాం ఇన్చార్జ్, అధికారులు విధుల పట్ల బాధ్యత యుతంగా వ్యవహరించాలని, రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా స్వీకరించి వేగంగా అన్లోడింగ్ చేపట్టాలని సూచించారు. ధాన్యం రవాణాలో ఇబ్బందులు తలెత్తకుండా తగిన సంఖ్యలో లారీలను అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. ప్రస్తుతం వస్తున్న ధాన్యం పరిమాణాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు తీసుకొచ్చే ధాన్యాన్ని నిల్వ చేయడానికి, అన్లోడింగ్ ప్రక్రియను సులభతరం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులు వర్షాలు, ఇతర ఇబ్బందుల వల్ల నష్టపోకుండా తగిన రక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమ రెండు కళ్ళుగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చొరవతో మధిర పట్టణ అభివృద్ధి పనులు శరవేగంగా నడుస్తున్నాయి

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర మే 22,**

ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమంలో చైర్ పర్సన్ సామినేని సుజాత




మధిర :
అభివృద్ధి సంక్షేమ రెండు కళ్ళుగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని మధిర మున్సిపల్ చైర్పర్సన్ సామినేని సుజాత అన్నారు.
శుక్రవారం ఖమ్మం భక్త రామదాసు కళా క్షేత్రంలో నిర్వహించిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్,అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ,జిల్లాలో వివిధ పట్టణ,మండల ప్రతినిధులతో కలిసి మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత పాల్గొని మాట్లాడారు.ప్రజా సమస్యలే పరిష్కారంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రజా పాలన-- ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా మధిర పట్టణంలోని పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టటం జరిగింది అని అన్నారు.పట్టణంలో ఉన్న ప్రతి డ్రైనేజీలో పూడికలు తీయటం,దోమల నివారణకు దోమల మందు పిచికారి,తాగు నీటి సరఫరా అన్ని రకాల పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు

# వైఎస్సార్ చనిపోయిన 17 ఏళ్ల తర్వాత చంద్రబాబు నాయుడిపై అనుమానమా

- జగన్ రెడ్డి వ్యాఖ్యలు చూసి వైసీపీ నేతలే విస్తుపోతున్నారు..రాజకీయాల్లో మరీ ఇంత దిగజారాలా
- రాజశేఖర్ రెడ్డి చనిపోయిన సమయంలో రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వాలే
- ఆయన ప్రాణస్నేహితుడైన రోశయ్య కోరిక మేరకు సీబీఐ విచారణ జరిపి ప్రమాదమని తేల్చింది
- తండ్రి హత్యపై వీరోచితంగా పోరాడుతున్న సునీతమ్మ పులివెందుల పులిగా నిలిస్తే...జగన్ రెడ్డి మాత్రం పిల్లిగా మిగిలిపోయారు
- జగన్మోహన్ రెడ్డి ఏం మాట్లాడుతున్నారో..కనీసం ఆయనకైనా అర్థమవుతోందా
- తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి



చంద్రమోహన్ రెడ్డి

**నెల్లూరు, మే 22, జన సముద్రంజిల్లా ప్రతినిధి**

జగన్ రెడ్డి గురువారంప్రెస్ మీట్ లో చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంఆయన తాత, నాన్న, చిన్నాన్న మరణాలకు విచిత్రమైన కారణాలు చెబుతున్నాడు రాజశేఖర్ రెడ్డి మరణానికి చంద్రబాబు నాయుడు కారణమని అనుమానమట చిన్నాయన వివేకానందరెడ్డి కూడా చంద్రబాబునాయుడు సీఎంగా ఉన్నప్పుడు చనిపోయారట..దానిపైనా అనుమానాలున్నాయట రాజారెడ్డి హత్య గురించి కూడా కొన్ని వ్యాఖ్యలు చేశారు ఎట్లనో నాయనమ్మ, జేజెమ్మ మరణాలను చంద్రబాబు నాయుడిపైకి రుద్దలేదు.అక్కడకు మినహాయింపు ఇచ్చారు చంద్రబాబు నాయుడు, రాజశేఖర్ రెడ్డి మంచి స్నేహితులు రాజశేఖర్ రెడ్డి సీఎంగా హెలికాప్టర్ ప్రమాదంలో చనిపోయినప్పుడు అంత్యక్రియలకు నేను కూడా చంద్రబాబు నాయుడితో కలసి వెళ్లాను.తీవ్రమైన ట్రాఫిక్ జామ్ కారణంగా ముందుకెళ్లలేక వెనుదిరిగాంచనిపోయిన సమయంలో రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి..రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వమే ఉందివైఎస్సార్ చనిపోయిన వెంటనే ఆయనకు అత్యంత సన్నిహితులైన రోశయ్య సీఎంగా బాధ్యతలు చేపట్టారు..ప్రధానమంత్రిగా మన్మోహన్ సింగ్ ఉన్నారు సీఎం హోదాలో రోశయ్య వినతిమేరకు కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సీబీఐ విచారణ జరిపించిందిసమగ్ర విచారణ జరిపిన సీబీఐ రాజశేఖర్ రెడ్డి మరణానికి ప్రమాదమే కారణమని రిపోర్టు ఇచ్చిందిరాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉండగా ప్రతిపక్షంలో కూర్చున్న చంద్రబాబు నాయుడు సీబీఐను మేనేజ్ చేసి రిపోర్టు ఇప్పిచ్చారా జగన్ రెడ్డి ఏం మాట్లాడుతున్నారో.ఆయనకైనా అర్థమవుతుందా సోషల్ మీడియాలో కొన్ని వీడియోలు చూస్తుంటాం.పిల్లుల జంట మీదకు ఏదైనా జంతువు వస్తే వాటి పిల్ల కూడా తిరగబడి పోరాడుతుందిరాజశేఖర్ రెడ్డి మరణంపై అనుమానాలుంటే 2009 నుంచి ఆయన బిడ్డగా ఏం చేస్తున్నావ్.ఐదేళ్లు సీఎంగా వెలగబెట్టిన సమయంలో ఎందుకు మౌనం దాల్చావ్ అదే వైఎస్ వివేకానందరెడ్డి హత్యకు గురైతే ఆయన కుమార్తె సునీతమ్మ పులివెందుల నుంచి ఢిల్లీ వరకు న్యాయపోరాటం చేస్తున్నారు చిన్నాయన హత్యకు గురైన నెల తర్వాత సీఎంగా బాధ్యతలు చేపట్టిన జగన్ రెడ్డి ఐదేళ్లూ ఏం చేశారు.హంతకులను ఎందుకు తేల్చలేకపోయారు చెల్లెలు సునీత వీరోచితంగా పోరాడుతూ పులివెందుల పులి అనిపించుకున్నారు...జగన్ రెడ్డి మాత్రం పులివెందుల పిల్లిగా మిగిలారు సోషల్ మీడియాలో కనిపించే పిల్లి పిల్ల కూడా తన తల్లిదండ్రుల కోసం పౌరుషంగా ఎదుర్కొంటుంది.పార్థసారథి రెడ్డి పులివెందుల చరిత్ర మొత్తం చెప్పారు.జగన్ రెడ్డి కుటుంబ వ్యవహారాలు మొత్తం బయటపెట్టారు అప్పట్లో రాజారెడ్డి నుంచి ఇప్పటి జగన్ రెడ్డి వరకు చేసిన నేరాలు..ఘోరాలన్నింటికి పార్థసారథి రెడ్డి సాక్షిగా ఉన్నారు 17 ఏళ్ల తర్వాత ఇప్పుడు తన తండ్రి చావుకు కారణం చంద్రబాబు నాయుడు అని ప్రజల్లో అనుమానాలు రేకెత్తించేందుకు ప్రయత్నం చేయడం చాలా దుర్మార్గం ఇంత నీచంగా దిగజారిపోయి విమర్శలు చేయడం చూసి వైసీపీ నేతలే విస్తుపోతున్నారు..ఆయన సొంతంగా సర్వే చేయించుకున్నా ఆ విషయం తెలుస్తుందిరాజధానిగా మావిగన్ అన్నప్పుడే జగన్ రెడ్డిలోని గన్ కల్చర్ మరోసారి బయటపడిందిచంద్రబాబు నాయుడి కుటుంబంది ఫ్యాక్షన్ బ్యాక్ గ్రౌండ్ కాదు రాష్ట్ర ప్రజలు అమాయకులేం కాదు.అన్నీ గమనిస్తున్నారు.

# జిల్లాలో జనగణన కార్యక్రమం త్వరితగతిన పూర్తిచేయాలి

- తాళం వేసిన ఇళ్ల యజమానుల వివరాలను ఫోన్ ద్వారా సేకరించాలి
- జనగణన పురోగతిపై అధికారులతో జిల్లా ఇంచార్జి కలెక్టర్ సంజన సింహ టెలి కాన్ఫరెన్స్



**జనసముద్రంన్యూస్, నర్సరావుపేట, పల్నాడు జిల్లా, మే 22 ;**

పల్నాడు జిల్లాలో జరుగుతున్న జనగణన కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ సంజన సింహ ఆదేశించారు. జనగణన పురోగతిపై అధికారులతో నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్‌లో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఇండ్ల గణన కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని, ప్రగతి చూపించని అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటివరకు 70 శాతం కన్నా తక్కువగా గణన పూర్తి చేసిన అధికారులు అందుకు గల కారణాలను తెలియజేసి, శుక్రవారం లోగా నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని సూచించారు.

తహసీల్దార్లు ఇండ్ల గణన సమయంలో అనేక ఇళ్లు తాళం వేసి ఉన్నాయని సమస్యను ప్రస్తావించగా, వాటిపై స్పందించిన జిల్లా ఇంచార్జి కలెక్టర్ తాళం వేసిన ఇళ్ల యజమానుల ఫోన్ నెంబర్లు పక్కవారిని అడిగి సేకరించి, ఫోన్ ద్వారా వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ జనగణన ప్రక్రియను ఆలస్యం చేయకుండా పూర్తి చేయాలని ఆదేశించారు.ప్రత్యేక అధికారులందరూ వచ్చే వారం తమ మండలాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించాలని, కనీసం మూడు రోజుల పాటు గ్రామాల్లో పరిశీలనలు నిర్వహించాలని సూచించారు. యాదృచ్ఛికంగా ఖాళీ ఇళ్లు, తాళం వేసిన ఇళ్లను స్వయంగా పరిశీలించి, గణన సక్రమంగా జరుగుతోందో లేదో నిర్ధారించాలన్నారు.అలాగే తహసీల్దార్లు, మండల అభివృద్ధి అధికారులు గణన సిబ్బందిని సమన్వయం చేసుకొని పని చేయాలని, గ్రామాల్లో ఇంకా జనాభా గణనలో లోటుపాట్లు ఉన్నాయని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ నిధులు జనాభా ఆధారంగా విడుదలవుతాయని, అందువల్ల ఒక్క కుటుంబం కూడా మిగలకుండా గణన పూర్తిచేయాలని తెలిపారు. తాళం వేసిన ఇళ్లన్నింటినీ మరోసారి క్షుణ్ణంగా పరిశీలించి, అవసరమైన చోట జనాభా నమోదు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రతి గణన పరిధిలో కనీసం 25 నుంచి 50 ఇళ్ల వరకు తిరిగి పరిశీలించాలని సూచించారు. ఖాళీ ఇళ్లు, తాళం వేసిన ఇళ్ల పరిశీలనను అత్యంత ప్రాధాన్యంగా తీసుకొని పని చేయాలని అధికారులకు సూచించారు.

# ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగవంతం చేయాలి,

- మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)వి. రాములు,



**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 22,2026 : మంచిర్యాల**

జిల్లాలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోలు చేసి గోదాములకు తరలించిన ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగవంతం చేయాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ మండలం తీగల్ పహాడ్ లోని గోదామును ఏసీఎస్ఓ వేణుగోపాల్, నస్పూర్ మండల తహసిల్దార్ సంతోష్ లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)వి. రాములు, మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి నిబంధనల మేరకు కొనుగోలు చేయడం జరుగుతుందని, రైతుల కోసం కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి గోదాములకు తరలించబడిన ధాన్యం దిగుమతి ప్రక్రియను వేగవంతం చేయాలని, అవసరం మేరకు హమాలీల సంఖ్యను పెంపొందించుకోవాలని గోదాం నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థు ఇష్టపడి చదవాలి

- మాజీ స్వచ్ఛఆంధ్రకార్పొరేషన్ చైర్మన్. దేవ సేవమ్మ..

**నెల్లూరు, మే 22, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**



విద్యార్థులు ఇష్టపడి చదివి మంచి భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ మాజీ చైర్ పర్సన్ పొణకా దేవసేనమ్మ సూచించారు.గూడూరు పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక అద్వర్యంలో శుక్రవారం పీ.ఎస్.ఆర్ ట్రస్టు సహకారంతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు విలువైన చేతి గడియారాలను అందజేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివి.. పదో తరగతి పరీక్షా ఫలితాల్లో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతి సంవత్సరం పీ.ఎస్.ఆర్ ట్రస్టు ద్వారా విలువైన బహుమతులు స్వచ్ఛఆంధ్ర కార్పొరేషన్ మాజీ చైర్ పర్సన్ పొణకా దేవసేనమ్మ ఇవ్వడం ఆనవాయితీగా వస్తోంది...ఈ క్రమంలో భాగంగా గూడూరులోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక అద్వర్యంలో పీ.ఎస్.ఆర్ ట్రస్టు సహకారంతో పది ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల టాపర్ లుగా నిలిచిన విద్యార్థులకు రెండు వేల రూపాయలు విలువ చేసే చేతి గడియారం,మెమొంటో మరియు జిప్ ఫైలును స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ మాజీ చైర్ పర్సన్ దేవసేనమ్మ చేతుల మీదుగా అందజేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పొణకా దేవసేనమ్మ మాట్లాడుతూ,జెవివి వారు మా ట్రస్టు ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చదివి మంచి ఫలితాలు సాధించిన పదో తరగతి విద్యార్థులకు చేతి గడియారాలు,మెమొంటోలు, జిప్ ఫైళ్ళు ఇవ్వడం సంతోషంగా ఉందని తెలిపారు.ఈ విద్యార్థులను చూసి..రాబోయే పది విద్యార్థులు కూడా స్ఫూర్తి పొంది మనం కూడా వేదిక మీద బహుమతులు అందుకోవాలనే ఆలోచన రావాలని ఆకాంక్షించారు.విద్యార్థులందరూ ఇష్టపడి చదివి మంచి భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని, టాపర్ గా వచ్చిన విద్యార్థులకు విద్యను అందించిన ఉపాధ్యాయులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలనే ఉద్దేశ్యంతోనే మిమ్మల్ని ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు.జెవివి వారు ఈ కార్యక్రమం చేసినంత కాలం మా ట్రస్టు ద్వారా నిరంతరాయంగా సహకరిస్తామని ఆమె వివరించారు.ఇంకా పలువురు మాట్లాడారు. సంస్థ అధ్యక్షుడు వేగూరు రాజేంద్ర ప్రసాద్, సంస్థ ప్రతినిధులు నాగరాజు,రామ్మోహన్,చెంచు నారాయణ,పురుషోత్తమ రావు,రజనీకాంత్,ఆనంద్, సుబ్రమణ్యం,ఇబ్రహీం,ప్రభాకర్, సుబ్బారావు,ముని భాస్కర్,పుల్లంరాజు, ప్రధానోపాధ్యాయులు భారతి, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఎంఆర్ఓ కార్యాలయం లో జరిగిన ప్రజా దర్బార్





**జనసముద్రంన్యూస్, మాచర్ల, మే 22 ;**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాల్గొని ప్రజల నుంచి వివిధ సమస్యలపై అర్జీలను స్వీకరించి,వాటిని పరిశీలించి, సంబంధిత అధికారులకు తక్షణమే ఆ సమస్యలను పరిష్కరించవల్సిందిగా సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి తోపాటు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పోరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీదేవి ఆలయంలో నిలువు దోపిడి

**జనసముద్రం న్యూస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ కండ్లే శ్రావణ్ కుమార్**



మే 22 మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని చింతగూడ శ్రీ లక్ష్మీదేవి ఆలయంలో అర్చకునిగా పనిచేస్తున్న వ్యక్తి గత మూడు సంవత్సరాల నుండి ఎండోమెంట్ ఆలయానికి వచ్చే కట్నకానుకలను ఇంత దర్జాగా తీసుకువెళ్తున్నాడని శ్రీ లక్ష్మీదేవి ఆలయానికి వచ్చే భక్తులు ఆలయంలోకి వారానికి సుమారుగా నాలుగు నుంచి ఐదు వేలమంది భక్తులు వస్తుంటారు ఇదే తరుణంలో గుడి లోపలికి కూడా గుంపులుగా వచ్చే సమయంలో హుండీలో వేయవలసిన రూపాయలను తన వద్ద ఉన్న అర్చకుడు బొట్లు పెట్టే హారతిలో ఒక వారానికి దాదాపుగా10 నుండి 20 వేల రూపాయలు దోచుకుంటున్నప్పటికీ. ఆలయంలోని విగ్రహాలకు ఎదురుగా ఒక్క సీసీ కెమెరా లేకపోవడం విడ్డూరంగా ఉందని భక్తులు వాపోతున్నారు ఎండోమెంట్ అధికారులకు అర్చకులకు ఏమన్నా సంబంధం ఉన్నదాని ఒకవేళ లేకపోతే ఇంత జరుగుతున్న ఎండోమెంట్ అధికారాలు ఏం చేస్తున్నారని ప్రజలు నిలదీస్తున్నారు వెంటనే అతనిపై చర్యలు తీసుకోవాలని అని అంటున్నారు అర్చకుని తక్షణమే శ్రీ లక్ష్మీదేవి ఆలయం నుండి తొలగించి నిబంధనలు పాటించే అర్చకుని నియమించాలని భక్తులు కోరుకుంటున్నారు ఎండోమెంట్కు వచ్చే ఆదాయాన్ని ఇంత కొల్లగొట్టుతున్నప్పటికీ అధికారులు ఏం చేస్తున్నారని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా అధికారులు అతనిపై దృష్టి సారించి తక్షణమే దీనికి బాధ్యులైన వ్యక్తులపై విచారణ జరిపి చర్యలు తీసుకోనీ వారిని విధుల నుండి తొలగించి మరోకరికి అవకాశం ఇచ్చి లక్ష్మీదేవి ఆలయానికి కట్నాల రూపంలో వచ్చే రూపాయలను ఎండోమెంట్ కు చెందేలా అధికారులు చూడాలని ఎండోమెంట్ అధికారులు. జిల్లా కలెక్టర్ మండల.రెవిన్యూ తహసిల్దార్ ను కోరుచున్నారు

# కౌలు కార్డులకు దరఖాస్తు చేసుకోండి : ఎమ్మార్వో శ్రీనివాస్

**తూర్పుగోదావరి/ సీతానగరం/ మే 21 / జనసముద్రం న్యూస్ :**

మండలంలో కౌలు వ్యవసాయం చేస్తున్న రైతులు కార్డుల కోసం వెంటనే దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ అంకం శ్రీనివాస్ ఒక ప్రకటనలో కోరారు. భూ యజమాని వివరాలు, సాగు భూమి వివరాలు, ఆధార్ కార్డ్, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో మరియు ఫోన్ నెంబర్‌తో కూడిన దరఖాస్తును తాము సాగు చేస్తున్న గ్రామానికి చెందిన విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ లేదా గ్రామ వ్యవసాయ సహాయకుడికి అందజేసి కౌలు కార్డులు పొందవచ్చని ఆయన తెలియజేశారు.

# చిన్న వెంకన్న నిత్యాన్నదానానికి విరాళం.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మే 22 ద్వారకాతిరుమల ప్రతినిధి.**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి శుక్రవారం తిమ్మాపురం వాస్తవ్యులు ముళ్ళపూడి బాల శ్రీనివాస్ రూ.1,00,116/- విరాళాన్ని ఆలయ కార్యాలయంలో చెక్కు ద్వారా జమ చేశారు. దేవస్థానం ఏఈవో మెట్టపల్లి దుర్గారావు దాతలను అభినందించి, స్వామివారి ప్రసాదాలను, నిత్యాన్నదాన బ్రాండ్ పత్రాన్ని అందజేశారు.

# నేడు జరుగనున్న గిరిజన సమాఖ్య సమావేశాన్ని విజయవంతం చేయండి : బి.శ్రీను నాయక్

**జనసముద్రంన్యూస్, నరసరావుపేట, మే 22;**



ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య పల్నాడు జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నేడు అనగా శనివారం ఉదయం 10 గంటలకు నరసరావుపేట సిపిఐ కార్యాలయంలో జరుగుతుందని గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.శ్రీను నాయక్ శుక్రవారం నరసరావుపేట సిపిఐ కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.ఎల్ రామాంజనేయులు హాజరవుతారన్నారని, పల్నాడు జిల్లాలోని ఏడు నియోజకవర్గాల నుంచి గిరిజన నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పల్నాడు జిల్లాలో గిరిజన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి, భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. ఈ ముఖ్యమైన సమావేశానికి నాయకులు హాజరు కావలసిన అవసరం ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు ఉప్పాలపాటి రంగయ్య, గిరిజన నాయకులు కోయ శీను,బి. రాంబాబు నాయక్ పాల్గొన్నారు.

# మదనపల్లె వద్ద రోడ్డు ప్రమాదం : యువరైతు స్పాట్ డెడ్

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, మే 22:-**

మదనపల్లె మండలంలోని పాలెంకొండ సమీపంలో శుక్రవారం వేకు జామున హైవే రోడ్డుపై నడుచుకుని వెళుతున్న అబ్బగొందికి చెందిన యువ రైతు శ్రీరాములు నాయుడు ను గుర్తు తెలియని వాహణం ఢీకొని అక్కడి కక్కడే దుర్మరణం పాలయ్యాడు.



## తీవ్రమైన ఎండలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి – డాక్టర్ జగదీష్ కృష్ణ



**తూర్పుగోదావరి/ సీతానగరం/ మే22/ జనసముద్రం న్యూస్ :**
ప్రస్తుత వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు ఎండదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఆర్. జగదీష్ కృష్ణ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అత్యవసరమైతే తప్ప ఎండలో తిరగవద్దు అని, ఆరుబయటకు వెళ్లేటప్పుడు గొడుగు, టోపీ ధరించాలని, లేత రంగు కాటన్ వస్త్రాలు ధరించాలని, నిరంతరం నీడపట్టున ఉంటూ పలుచని మజ్జిగ, ఓఆర్ఎస్ ద్రావణం, పండ్ల రసాలు ఎక్కువగా తాగుతుండాలని, అధిక జ్వరం, విపరీతమైన దాహం, వాంతులు లేదా వికారం వంటి వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే.. వెంటనే వారిని చల్లని ప్రదేశానికి చేర్చాలి. తడి గుడ్డతో ఒళ్లు తుడిచి, ఓఆర్ఎస్ ద్రావణం తాగించాలి. అనంతరం ఆలస్యం చేయకుండా సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి లేదా ఆయుష్మాన్ ఆరోగ్య మందిరానికి తరలించి చికిత్స అందించాలని వైద్యాధికారి సూచించారు.

## నాయుడుపేట - శ్రీకాళహస్తి హైవే పై లారీ బోల్తా

**నెల్లూరు, మే 22, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**



ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని పెళ్లకూరు మండలం చెంబడిపాలెం వద్ద ఇవాళ ఉదయం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది నాయుడుపేట నుంచి శ్రీకాళహస్తి వెళుతున్న ట్రిపర్ అదుపు తప్పి పొలాలవైపు దూసుకెళ్లి బోల్తా పడింది. ఈ ప్రమాదం లో డ్రైవర్ కు ఎలాంటి గాయాలు కానీ ప్రాణనష్టం జరగలేదు.సమాచారం అందుకున్న హైవే సిబ్బంది మరియు స్థానికులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయ చర్యలు చేపట్టారు. ఘటన కు గల కారణాలు తెలియాలసివుంది.

ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని పెళ్లకూరు మండలం చెంబడిపాలెం వద్ద ఇవాళ ఉదయం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది నాయుడుపేట నుంచి శ్రీకాళహస్తి వెళుతున్న ట్రిపర్ అదుపు తప్పి పొలాలవైపు దూసుకెళ్లి బోల్తా పడింది. ఈ ప్రమాదం లో డ్రైవర్ కు ఎలాంటి గాయాలు కానీ ప్రాణనష్టం జరగలేదు.సమాచారం అందుకున్న హైవే సిబ్బంది మరియు స్థానికులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయ చర్యలు చేపట్టారు. ఘటన కు గల కారణాలు తెలియాలసివుంది.

## కుటుంబ సమేతంగా శ్రీవారిని దర్శించుకున్న విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు



**తిరుమల: జనసముద్రం ప్రతినిధి సురేష్**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు కుటుంబ సమేతంగా శుక్రవారం ఉదయం కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. వీఐపీ బ్రేక్ సమయంలో స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఆలయ నిబంధనల ప్రకారం దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు ఆశీర్వచనం పలికి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. దర్శనానంతరం యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, అందరిపై ఆ దేవదేవుని ఆశీస్సులు మెండుగా ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. తనను గెలిపించిన గన్నవరం నియోజకవర్గ ప్రజలకు నిరంతరం సేవ చేసే భాగ్యం కలగాలని, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు అవసరమైన శక్తిని, దీవెనలను ప్రసాదించాలని స్వామివారిని కోరుకున్నారు.అనంతరం తిరుచానూరు పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు.

## రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను కూటమి ప్రభుత్వం ఆదుకుంటుంది-టిడిపి నాయకులు





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మే 22:**
రాష్ట్రంలోని అన్ని వర్గాల వారిని అన్ని విధాల కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని ఒంటిమిట్ట జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి మండలం టిడిపి నేతలు అన్నారు.. ఒంటిమిట్ట మండల పరిధిలోని ఎంపీడీవో కార్యాలయం నందు శుక్రవారం వికలాంగులకు ఉచిత ప్రయాణ బస్సు పాసుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ మండలంలో 52 మంది వికలాంగులు ఉచిత ప్రయాణ బస్సు పాసులకు నమోదు చేసుకున్నారని, ప్రస్తుతం 22 మాత్రమే ప్రభుత్వం నుండి అనుమతి పొందాయని వివరించారు. మిగతా వికలాంగ అభ్యర్థులకు కూడా ఉచిత ప్రయాణ బస్సు పాసులు వచ్చేలా చర్యలు చేపడతామని వారు వివరించారు.

ప్రభుత్వము అన్ని వర్గాల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తున్నదని, అందరి సంక్షేమానికి కృషి చేస్తున్నదని అన్నారు. అభివృద్ధికి మారుపేరు టిడిపి ప్రభుత్వం అన్నారు. వికలాంగులు అత్యధిక ఏకాగ్రతను కలిగి ఉంటారని, కష్టపడి పని చేసే మనస్తత్వం కలవారని అన్నారు. మండలంలో 500 మంది వికలాంగులు కలగని అందరికీ ఉచిత ప్రయాణ బస్సు పాసులు వచ్చేలా చూడాలని వారు అధికారులను కోరారు. ఎంపీడీవో సుజాతమ్మ జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి ఒంటిమిట్ట మండల టిడిపి అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి కార్యదర్శి ఆలూరి వెంకటసుబ్బయ్య క్లస్టర్ ఇంచార్జి తుమ్మలకుంట ఈశ్వరయ్య ఎలక్ట్రికల్ స్పెషల్ కాంట్రాక్టర్ ఎస్వీ రమణ తెలుగుదేశం సీనియర్ నాయకులు బొబ్బిలి రాయుడు ఎంపీపీ ప్రతినిధి సాలాబాద్ బుజ్జి మౌలాలి నామాల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

## ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను కలిసిన టిడిపి నాయకులు దిలీప్

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మే 22:**
ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఒంటిమిట్ట మండల టిడిపి నాయకులు దిలీప్ శుక్రవారం కలిశారు. తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికై తొలిసారిగా కడపకు వచ్చినందుకు దిలీప్ లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు



## పక్షపాతముతో మాట్లాడవద్దు... ఎంప్రదా కంపెనీ వర్కర్ల కడుపు కొట్టొద్దు..!!

**- మూడు గ్రామాలకు ప్రత్యక్షంగానూ.. వందల మంది వర్కర్లకు పరోక్షంగానూ పొట్ట నింపుతున్న ఈ ఎంప్రదా కంపెనీ...!!**
**- లోకల్ లో ఉన్న వారికి, చుట్టుపక్కల గ్రామాల్లో అనేకమందికి ఉపాధిని కల్పించిన కంపెనీ..!**

**తిరుపతి జిల్లా ఇన్చార్జ్ న్యూస్ మే 22 జన సముద్రం న్యూస్**
తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లి మండలం మంగంపేట గ్రామ పంచాయతీ లో ఆంధ్రప్రదేశ్ కు కోట్లలో లాభం తెచ్చిపెట్టే ఏపీఎండీసీ సమస్తను నమ్ముకుని అనేక ప్రవేట్ పల్వరేజింగ్ మిల్లులు కట్టడం జరిగినది.. అందులో కొన్ని చిన్న మిల్లులు గాను కొన్ని పెద్ద కంపెనీ మిల్లులుగాను స్థిరపడ్డాయి.. ఈ పెద్ద కంపెనీల్లో ఎంప్రదా కంపెనీ ఒకటి, అయితే ఈ ఎం ప్రదా కంపెనీకి ఇటీవలే ఏపీఎండిసి 60 లక్షల



టన్నులు సీ గ్రేడ్ రాయి ఇవ్వడం జరిగింది.. బల్కుగా ఒకే తూరి ఇన్ని లక్షల టన్నులు తీసుకోవడం వల్ల 1675/- రూ,, ఒక టన్ను అమ్మే రాయిని డైరెక్ట్ ప్రభుత్వంతో మాట్లాడుకుని 1160 రూ,, లకు కొనుగోలు చేయడం జరిగింది.
అయితే చిన్న కంపెనీలకు 1500 రూపాయలు పైచిలుక ఏపిఎండిసిసిఎన్ది రాయి ఇస్తుండటంతో కొంతమంది బయ్యర్లకి నష్టం వాటిల్లుతుందని నెపంతో ఏపీఎండీసీ వద్ద కొంతమంది నిరసనకారులతో నిరసనలు తెలియజేయడం జరిగినది.. ఈ రోజున ఎం ప్రదా మిల్లు వర్కర్లు.. దాదాపుగా 500 మంది పైబడి నీరంపల్లి దేవాలయంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి మా కంపెనీ మీద వేసిన నిందలు నిరూపిస్తే ఎటువంటి శిక్ష కైనా సిద్ధం అంటూ చెప్పకు వచ్చారు.. అటు గాని నిరూపించని ఎడల అనుచిత వాక్యాలు మా కంపెనీ పైన చేసి మా కడుపు కొట్టొద్దు అంటూ లారీ ఓనర్లు, హిటాచి ఓనర్లు మరియు మేస్త్రీలు, వర్కర్లు చెప్పుకొచ్చారు..

## ఆగి ఉన్న లారీని మినీ వ్యాన్ ఢీ ఒకరు మృతి ఇద్దరికి గాయాలు

**నెల్లూరు, మే 22, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని నాయుడుపేట-పూతలపట్టు 71వ జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని మినీ వ్యాన్ వెనుక నుండి ఢీ కొనడం జరిగింది. ఈ ప్రమాద ఘటనలో ఒకరు మృతి చెందగా ఇరువురు గాయాలకు గురయ్యారు. వివరాల మేరకు పెళ్ళకూరు మండల పరిధిలోని కొత్తూరు గ్రామ సమీపం వద్ద ప్రమాదం చోటు చేసుకుంది. శుక్రవారం గూడూరు సమీపంలోని చిల్లకూరు ప్రాంతంలో నిర్వహించే గొర్రెలు, మేకలు సంతకు తిరుపతి జిల్లా పాకాల నుండి గొర్రెలను మినీ వ్యాన్ లో తరలించుకు వెళ్లి అమ్మకం చేసుకునితిరుగు ప్రయాణంలో ప్రమాదానికి గురయ్యారు. ఒకరు ఘటనా స్థలంలోనే మృతిచెందగా! మరో ఇద్దరు రక్త గాయాలకు గురి కావడంతో వారిని నాయుడుపేట సామాజిక వైద్యశాలకు తరలించారు. వీరి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై పెళ్లకూరు ఎస్సై ఆదిలక్ష్మి కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నాయుడుపేట సి హెచ్ సి కి తరలించారు.

ఆగిన వాహనాలతో అనేక ప్రమాదాలు:-
నాయుడుపేట- పూతలపట్టు
జాతీయ రహదారి 6 లైన్ల రోడ్డు నిర్మాణం చేపట్టిన రోడ్డుపై భారీ వాహనాలు నిలిపివేయడంతో అనేక ప్రమాదాలకు కారణంగా ఉన్నాయి. విశాలమైన రోడ్డు నిర్మాణం పై అత్యధిక వేగంతో వస్తున్న అనేక వాహనాలు ఆగి ఉన్న లారీలను ఢీ కొట్టి ప్రమాదాల బారిన పడి వికట జీవులుగా మారుతున్నారు.
రహదారి నిర్వహణ అధికారులు నిర్లక్ష్యం నిలువెత్తు నిదర్శనంగా కనిపిస్తుంది. రెస్ట్ ఏరియాలో లేవు, వాహనాల పార్కింగ్ స్థలాలు కేటాయించలేదు, దీంతో ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలిపివేస్తున్న హైవే మొబైల్ సిబ్బంది ఏమాత్రం వాటిని నియంత్రించక చూసి చూడనట్లు







వ్యవహరించడంతో ఇలాంటి ప్రమాదాలు అనేక మార్లు జరిగాయి. తరచూ పోలీస్ హైవే మొబైల్, జాతీయ రహదారి నిర్వహణ సంబంధిత మొబైల్ వ్యాన్లు పహారా లో జాతీయ రహదారిపై వాహనాలను నిలుపుదల చేయకుండా చర్యలు చేపట్టగలిగితే, ప్రమాదాలను నివారించే అవకాశం ఉంటుందని వాహన దారుల అభిప్రాయాలు కూడా ఉన్నాయి.

## మహిళలు అవగాహనతోనే అగత్యాలు దూరం

**-మీ మొబైల్ లో శక్తి యాప్ వుంటే నీ వెంటే కానిస్టేబుల్ వున్నట్టే.**
**-మహిళలు సురక్షితంగా తిరగాలంటే పోలీసులు పాత్ర కలదు.**
**-పోలీసులు ప్రజా భద్రత సంరక్షణకు కృషి.**
**-పోలీసులు లేకపోతే చాలా అగత్యాలు జరిగేవి..**
**-మహిళల భద్రతకు పెద్దపీఠ వేయాలి.**

**కుందుర్పి మే, 22, జన సముద్రం న్యూస్:**
మహిళలు మీ మొబైల్ లో శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకుంటే నే మొబైల్ లో యాప్ వుంటే నీ వెంటనే పోలీస్ కానిస్టేబుల్ ఉన్నట్టేనని కుందుర్పి మండల విద్యాభివృద్ధి అధికారికి లక్ష్మీదేవి పేర్కొన్నారు. మహిళల భద్రత రక్షణ అవగాహన సదస్సులో విద్యాశాఖ అధికారి పాల్గొని మాట్లాడారు. పిల్లలను చిన్నప్పటి నుంచే ఒక పద్ధతిలో పెంచి మంచిని నేర్పించేలాతల్లిదండ్రులుఅవగాహనకల్పించాలన్నారు. చిన్నపిల్లలకు చాక్లెట్, కూల్ డ్రింక్ ఇచ్చి పిల్లలను అవి వ్యక్తి వైపు తిప్పు కుంటున్నారన్నారు. పిల్లలు వేధింపులు చేసి చివరికి చంపివేస్తారన్నారు. తల్లిదండ్రులు అమ్మాయి ఏడేళ్ల అనంతరం ముట్ట కూడదన్నారు. పెళ్లి చేసే అమ్మాయికి 18ఏళ్ళు, వయసు, అబ్బాయికి 21, సంవత్సరాలు వయసు నిండాలన్నారు. బాల్య వివాహం చేస్తే ప్రెగ్నెన్సీ రావడం ,డెలివరీ కాక బిడ్డ చనిపోవడం,



అబాషనులు చేయడం , మానసికంగా శారీరకంగా ఎదగరన్నారు.
ఇలాంటి అగత్యాలు నేటికీ జరుగుతున్నాయని చెప్పారు. పాఠశాలలో విద్యార్థులకు గుడ్డు టచ్ బ్యాండ్ టచ్ పైన ఉపాధ్యాయులు అవగాహన కల్పించి, వెంటనే ఇలాంటి ఘటన జరిగితే గట్టిగా అరవాలని బాలికలు, మహిళలుకు చెప్పారు. వెంటనే పోలీసులుకుఈవిషయాన్నిసమాచారంచేరవేలన్నారు. మీ పిల్లలను బాగా చదివించాలని కోరారు. కురమైన చర్య అయితే పోలీసులకు వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. మహిళల స్వేచ్ఛగా జీవించడానికి రాష్ట్ర ప్రభుత్వం శక్తి యాప్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. మహిళలు విపత్కర పరిస్థితి ఏర్పడినప్పుడు మీరు మిమ్మల్ని కాపాడుకోవడానికి టోల్ ఫ్రీ నెంబర్ 112ను సంప్రదించాలని కోరారు. మహిళా శక్తి యాప్ మనం రాష్ట్రంలో ఎక్కడ ఉన్నా మీకు పనిచేస్తుందని వివరించారు. మహిళలకు మాన, ప్రాణ, రక్షణ ,హక్కుల కల్పిస్తారని అన్నారు. చట్టం కేవలం మైనర్ బాలికలపై లైంగిక దాడి అధికం చేయగా 18 సంవత్సరాల లోపు పిల్లలకు ఫోక్స్ చట్టంపై చర్యలు తీసుకొని, ఆ వ్యక్తికి 3నుంచి 14 సంవత్సరాల వరకు శిక్ష విధిస్తారని అన్నారు .మహిళలు పైన ఇతరులు దాడి చేసినప్పుడు, ఇదే క్రమంలో మీరు వారిపై ఆత్మ రక్షణ కోసం ఎదురు దాడి మీరు చేస్తే, చంపిన ఇది నేరం కాదని డిఎస్పి చెప్పారన్నారు. సైబర్ నేరాలకు నివారణకు 1930 టోల్ ఫ్రీ నెంబర్లు సమాచారం చేరవేయాలి అన్నారు. బాల్య వివాహాలు నివారణ కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1090ను సంప్రదించాలని కోరారు.
బాల్య వివాహం వద్దు చదివే ముద్దు అని పిల్లలు చదువుకోవాలన్నారు. మహిళలకు భద్రత రక్షణకు పెద్దపీట వేయాలన్నారు. మహిళలు వంటింటికీ పరిమితం కాకుండా, ఆడదంటే ఎంతో శక్తివంతమైనదని, ఆమె ఆగ్రహిస్తే మహా దుర్గాదేవి అవుతుందన్నారు. అమ్మాయిలు నేడు సురక్షితంగా తిరిగుతు వుందంటే పోలీసులు పాత్ర అందులో కలదున్నారు. పోలీసులు ప్రజా భద్రత సంరక్షణ కోసం నిరంతరం సమయ పాలన లేకుండా పనిచేసికాపాడుతారు అన్నారు. ఎది ఏమైన మహిళలు మహిళా హక్కుల చట్టం గురించి అవగాహన కలిగినప్పుడే ఆ ఇల్లాలి కుటుంబం క్షేమంగా కలదన్నారు.

## ప్రమాదంలో మరణించిన కుటుంబానికి పిఎం జె జె వై భీమా నగదు4 లక్షలు మంజూరు

**నెల్లూరు, మే 22, జనసముద్రం జిల్లా ప్రతినిధి**
ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని దొరవారి సత్రం మండల కెనరా బ్యాంకు మేనేజర్ పవన్ గురువారం ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన కింద4 లక్షల మంజూరు పత్రాన్ని అందజేశారు . కు ప్పారెడ్డి పాలెం గ్రామానికి చెందిన వి. సాయికుమార్ రోడ్డు ప్రమాదంలో మరణించాడు. అతను కెనరా బ్యాంకులో ఖాతాదారునిగా కొనసాగుతూ, ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజనకు అర్హత జాబితాలో ఉండడంతో ఇన్సూరెన్స్ నగదు పత్రాన్ని



మరణించిన వ్యక్తి తల్లి వెంకటమ్మకు అందించారు.
ప్రతి బ్యాంకు ఖాతాదారుడు బీమాకు అర్హత పొందడానికి జూన్ నెలలో వారి అకౌంట్లో సమృద్ధి బ్యాలెన్స్ నగదు ఉంచుకునేలా చూసుకోవాలని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం బ్యాంకు ఖాతాదారుల ప్రమాద బీమా పాలసీ కింద ప్రధానమంత్రి భీమా సురక్ష యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని బ్యాంక్ మేనేజర్ పవన్ సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ రవితేజ, వెలుగు పథకం ఏపీఎం ముని రాజయ్య, సులూరుపేట ఆర్థిక అక్షరాస్యత కేంద్ర కౌన్సిలర్ ముని చంద్ర, పరమానందం పాల్గొన్నారు.

## మంత్రి సవితమ్మను కలిసిన ఒంటిమిట్ట టిడిపి నాయకులు

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మే 22:**
కడపలోని ఆర్ ఎండ్ బి గెస్ట్ హౌస్ లో శుక్రవారం ఇంచార్జ్ మంత్రి మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ను ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కలిశారు.
మండలంలో నెలకొన్న సమస్యలపై అభివృద్ధి కార్యక్రమాలపై వినతి పత్రం సమర్పించడం జరిగింది. అందుకు ఇన్చార్జి మంత్రి సవితమ్మ సానుకూలంగా స్పందించారు.
ఈ కార్యక్రమం జాతీయ ఉపాధ్యక్షుడు బలిశెట్టి హరి ప్రసాద్, కార్యనిర్వాహణ కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు బొబ్బిలి రాయుడు,స్పెషల్ క్లాస్ వన్ కాంట్రాక్టర్ ఎస్ వి రమణ,ఈశ్వరయ్య,గజ్జల శ్రీనివాస్ రెడ్డి తదితర ముఖ్య నాయకులు



## చెరువుల పునరుద్ధరణకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే ...బీవీ
## పూడికతీత పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే ...బి వి జయనాగేశ్వర్ రెడ్డి

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి ,ఎమ్మిగనూరు మే 23**

గ్రామీణ/పట్టణ ప్రాంతాల్లోని చెరువులకు పూర్వవైభవం తీసుకురావడానికి, మరియు భూగర్భ జలాలను పెంపొందించడానికి ఎమ్మిగనూరు మండలంలోని పెసలదిన్నె గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వరరెడ్డి చెరువుల పునరుద్ధరణ మరియు పూడిక తీత పనులను 22వ తేదీ అనగా శుక్రవారం నాడు ఘనంగా ప్రారంభించారు.

ప్రాంతం: ఎమ్మిగనూరు మండలం, పెసలదిన్నె గ్రామ పరిధిలోని ప్రధాన చెరువులో పూడిక తీత కార్యక్రమాన్ని చేపట్టారు.

పనుల వివరాలు: చెరువులో పేరుకుపోయిన పూడిక మట్టిని తొలగించడం, కట్టలను పటిష్టం చేయడం, తూముల మరమ్మతులు చేయడం ఈ ప్రాజెక్ట్‌లో భాగం.

రైతులకు ప్రయోజనం: పూడిక మట్టిలో సారవంతమైన పోషకాలు ఉంటాయని, రైతులు ఈ మట్టిని తమ పొలాలకు ఉచితంగా తరలించుకోవాలని సూచించారు. దీనివల్ల రసాయన ఎరువుల వాడకం తగ్గి, భూసారం పెరుగుతుందని ,ఆ మండలాల్లో జోరుగా సాగుతున్న




పూడికతీత పనులు గూర్చి పేర్కొన్నారు.

ఎమ్మెల్యే సందేశం: ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ.. వర్షాకాలం రాకముందే చెరువులను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి, రైతుల సాగు,త్రాగునీటి అవసరాలు తీర్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నీటిపారుదల శాఖ అధికారులు, గ్రామ పెద్దలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తో ఒంటిమిట్ట టిడిపి నాయకులు భేటీ




**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మే 22:**

రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఆదేశానుసారం, శుక్రవారం కడపలోని హరిప్రియ గార్డెన్స్ లో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు

ఒంటిమిట్ట మండలం లోని నరసన్నగారి పల్లె లో 33/11కేవీ సబ్ స్టేషన్ మరియు సిద్దవరం మండలం పొన్నోళ్ల కొత్తపల్లిలో 33/11ెఙ సబ్ స్టేషన్ మంజూరు చేయాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది .

ఈ కార్యక్రమం టిడిపి సీనియర్ నాయకులు బొబ్బిలి రాయుడు,స్పెషల్ క్లాస్ వన్ కాంట్రాక్టర్ ఎస్ వి రమణ,ఈశ్వరయ్య,గజ్జల శ్రీనివాస్ రెడ్డి తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి ని కలిసిన ఒంటిమిట్ట టిడిపి నాయకులు

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మే 22:**

కడపలోని ఆర్ ఎండ్ బి గెస్ట్ హౌస్ లో ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి ని శుక్రవారం ఒంటిమిట్ట మండల టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు .

మండలంలో నెలకొన్న సమస్యలపై తెలియజేయడం జరిగింది. అందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ రాము భూపాల్ రెడ్డి

ఈ కార్యక్రమం టిడిపి సీనియర్ నాయకులు బొబ్బిలి రాయుడు,స్పెషల్ క్లాస్ వన్ కాంట్రాక్టర్ ఎస్ వి రమణ, ఈశ్వరయ్య,గజ్జల శ్రీనివాస్ రెడ్డి తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు



## పట్టణంలో రైతు బజారు ఏర్పాటుకు త్వరితగతిన ప్రణాళికలు సిద్ధం చేయండి..! శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి






**జనసముద్రంన్యూస్, మాచర్ల, పల్నాడు జిల్లా, మే 22 ;**

మాచర్ల పట్టణంలోని కేసీపీ గెస్ట్ హౌస్ ఎదురుగా ఖాళీగా ఉన్న మున్సిపాలిటీ స్థలంలో నూతనంగా రైతు బజారులు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదిత ప్రణాళికలు త్వరితగతిన సిద్ధం చేయాలని మున్సిపల్ అధికారులకు మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశించారు. శుక్రవారం పట్టణంలో పర్యటించిన ఎమ్మెల్యే.., రైతు బజారు, ఫ్రూట్ మార్కెట్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు. కేసీపీ యాజమాన్యంతో చర్చించి, ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. అదేవిధంగా పట్టణంలో మెయిన్ రోడ్డుకు ఉన్న పలు స్థలాల్లో బైక్ మెకానిక్ షెడ్లు, ఆటోమొబైల్ దుకాణాల ఏర్పాటు కూడా ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. ఈ పర్యటనలో ఎమ్మెల్యే వెంట మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, తహశీల్దార్ కిరణ్ కుమార్, మాచర్ల మార్కెట్ యార్డ్ ఛైర్మన్ రాజబోయిన మధు, పట్టణ అధ్యక్షులు కొమెర దుర్గారావు, కజ్జం సైదయ్య, గుండాల శ్రీనివాస యాదవ్ తదితరులు ఉన్నారు.

## నిరుపేద ఆర్యవైశ్య మహిళ కుటుంబానికి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం

**జనసముద్రంన్యూస్, మాచర్ల, పల్నాడు జిల్లా, మే 22 ;**

మాచర్ల పట్టణంలోని 15 వ వార్డుకు చెందిన నిరుపేద ఆర్యవైశ్య మహిళ పల్లబోతు శివకుమారి అనారోగ్య కారణంగా చనిపోయిందని తెలుసుకొని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదేశాల తెలుగుదేశం పార్టీ నాయకులు కంభంపాటి వెంకటరమణ (చంటి) స్పందించి మట్టి ఖర్చుల నిమిత్తం 10,000 రూపాయలు వారి కుటుంబానికి మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు చేతుల మీదుగా అందించటం జరిగినది. ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణానికి చెందిన షరాబు అనిల్ కుమార్ ,దరివేముల రామకృష్ణ, కొమర చందు గౌడ్ మరియు తదిపరులు పాల్గొనడం జరిగింది.



## కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ లో అభివృద్ధి పరుగులు
## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి

**నెల్లూరు, మే 22, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

శుక్రవారంఉదయం నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని కలివెలపాలెం మరియు పెనుబర్తి గ్రామాలలో 85 లక్షల రూపాయల అభివృద్ధి పనులను ప్రారంభించిన మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బూడిద విజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , యువనేత నారా లోకేష్ ఆశీస్సులతో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ నియజకవర్గంలో 650 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.

నెల్లూరు రూరల్ లో నిరంతరం అభివృద్ధి అనేది ఒక జాతరలాగ సాగుతుంది.తెలుగుదేశం పార్టీ



రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.

ఇంత మంచి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి ప్రజలందరి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలి.తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.

పై కార్యక్రమంలో మండల ప్రజాపరిషత్ ఉప అధ్యక్షుడు పల్లంరెడ్డి రవీంద్ర రెడ్డి, పిఎసిఎస్ ఛైర్మెన్ చెన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి, టిడిపి నాయకులు వెడిచర్ల వెంకటేశ్వర్లు యాదవ్, జడ్పీ కో ఆప్షన్ మెంబర్అల్లాబక్షు, శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ఛైర్మన్ ఇందుపూరు అచ్యుత్ రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం మండల ఇంచార్జ్ వేమిరెడ్డి సురేందర్ రెడ్డి,క్లస్టర్ ఇంచార్జ్ సారంగం గున్నయ్య, కో క్లస్టర్ ఇంచార్జ్ కుంచనపల్లి శివ కుమార్, టిడిపి నాయకులు చెన్నారెడ్డి సురేంద్ర రెడ్డి, పల్లం రెడ్డి భాస్కర్ రెడ్డి, చిరమన శ్రీనివాసులు రెడ్డి, యదనపర్తి శ్రీనివాసులు రెడ్డి, కాటంరెడ్డి శ్యామ్ సుందర్ రెడ్డి, చిట్టేటి రవీంద్ర రెడ్డి, వాసిరెడ్డి రవీంద్ర రెడ్డి, పల్లంరెడ్డి జస్వంత్ రెడ్డి, పల్లంరెడ్డి సుమంత్ రెడ్డి, కొల్లు శివప్రసాద్, బెల్లంకొండ కిషోర్, పోతయ్య, వెంకయ్య, భాస్కర్, లేబూరు శంకరయ్య, రావుల మధు, దేగా శీనయ్య, విష్ణు, రాజేష్, రాజశేఖర్, కాలేషా, చాంద్ బాషా, సుక్రుఖాన్, రవి, మనోహర్, పెంచలయ్య, హరిబాబు, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.శ్రీ

## ప్రగతికి ప్రణాళికా వేదిక ప్రజాదర్బార్..!
## శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ,అధిక సంఖ్యలో వచ్చిన ప్రజలు





**జనసముద్రంన్యూస్, మాచర్ల, పల్నాడు జిల్లా, మే 22 ;**

ప్రాంతాల అభివృద్ధి, ప్రజా సంక్షేమ ప్రగతికి ప్రణాళికా వేదిక ప్రజా దర్బార్ అని మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కొనియాడారు. శుక్రవారం తహశీల్దార్ పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్యే జూలకంటి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు విచ్చేసి వారి సమస్యలపై అర్జీలు సమర్పించారు. భూ సమస్యలు,





ఇంటి పట్టాలు, భూ కబ్జాలు, పట్టాదారు పాసుపుస్తకాలు కోసం, నూతన పించన్ల కొరకు, డ్రైనేజీలు, తాగునీటి సమస్య వంటి పలు సమస్యలపై దాదాపు 130 అర్జీలను అందజేశారు. వాటిని పరిశీలించిన అనంతరం తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.., సమస్యల్లేని సమాజాన్ని సృష్టించడమే ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ లక్ష్యమని, వారి ఆదేశాల మేరకు నియోజకవర్గంలో నిరంతరం ప్రజాదర్బార్ ను నిర్వహిస్తున్నామని చెప్పారు. రెవిన్యూ సమస్యలపై ప్రత్యేక దృష్టిసారించి, భూ రీ- సర్వే ద్వారా భూ వివాదాలను పరిష్కరిస్తున్నామని చెప్పారు. నియోజకవర్గంలో ఐదేళ్ల వైసీపీ పాలనలో ఎందరివో భూములు, స్థలాలు కబ్జాలుకు గురైయ్యయని, వాటి పరిష్కరం చట్టప్రకారం జరిగేలా అన్నీ రకాల అధికారిక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కిరణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, మాచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజబోయిన మధు యాదవ్, టీడీపీ మండలాధ్యక్షులు వీరాస్వామి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ సంఘం డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ అధ్యక్షులు కొమెర దుర్గారావు, టీడీపీ సీనియర్ నాయకులు కజ్జం సైదయ్య, రెవిన్యూ, మున్సిపల్, విద్యుత్, ఫారెస్ట్, ఎంపీడీవో, పోలీసు, ఎండోమెంట్ వంటి పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి
## కలెక్టర్ ను కోరిన ఎమ్మెల్యే విజయశ్రీ

**నెల్లూరు, మే 22, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని సూళ్లూరుపేట నియోజకవర్గంలో కార్యరూపు దాల్చాల్సిన అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసి సహకరించాలని సూళ్లూరు పేట ఎమ్మెల్యే విజయ శ్రీ జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ను కోరారు. శుక్రవారం ఆమె తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిధులు అవసరమైన పనులను లిఖితపూర్వకంగా కలెక్టర్ కు సమర్పించారు. ఆటకాని తిప్పండి పేర్నాడు రోడ్డు నిర్మాణం, సులూరుపేట పట్టణంలో రైల్వే అండర్ బ్రిడ్జి పనులు, మామిడి కాలువపై కాజ్ వే నిర్మాణం పనుల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని కోరడంతో ఆయన సానుకూలంగా



స్పందించినట్లు సమాచారం.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు భర్త పార్థసారధి కూడా పాల్గొన్నారు.

## రోడ్డు లేక గర్భిణీలు వృద్ధులు చంటి బిడ్డ తల్లులు అవస్థలు

**- హరిజనవాడ రోడ్డు నిర్మాణంలో వివక్షత**

**రైల్వే కోడూరు జన సముద్రంఎ న్యూస్ మే 22**
**రైల్వే కోడూరు న్యూస్ ఇంచార్జ్ పాణ్యం లోకేష్ బాబు**

ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం రైల్వే కోడూరు మండలం వెంకటరెడ్డి పల్లె గ్రామ పంచాయితీ వెంకటరెడ్డి పల్లె హరిజనవాడ కు రోడ్డు లేక గర్భిణీలు ఆసుపత్రికి వెళ్లే సమయం లో ఆటోలు రాక ఎన్నో తిప్పలు పడుతున్నారు వృద్ధులు అనారోగ్యముతో ఆసుపత్రికి వెళ్ళుటకు ఆటోలో వెళ్లేందుకు రోడ్డు లేక ఆటోలు రాక వారి అవస్థలు వర్ణనాతీతం చంటి బిడ్డలు ఉన్న బాలింతలు ఆసుపత్రికి వెళ్లే సమయం లో రోడ్డు లేక ఆటోలు రాక వారి అవస్థలు చూస్తే సాక్షాత్తు దైవ స్వరూపం ఆ ప్రాంతంలో వారిని నడిపించుటకు సహకరిస్తుందా లేదా అన్న సంకల్పంతో అధ్వాన్న పరిస్థితుల్లో విధి లేని పరిస్థితులలో కాలికి బుద్ధి చెబుతూ అవస్థలు పడుతూ గుండు రాళ్లతో పోరాటం చేస్తూ ఆసుపత్రికి చేరుతున్నారు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్





కళ్యాణ్ ప్రత్యేకంగా దృష్టి సారించి హరిజనుల బాధలను గుర్తించి బాలింతల బాధలను గుర్తించి వృద్ధులబాధలను గుర్తించి రోడ్డు ప్రసాదించకపోతార అని ఎదురుచూస్తున్న గర్భిణీ స్త్రీలు వృద్ధులు చంటి బిడ్డ తల్లులు అలాగే ద్విచక్ర వాహనదారులు వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నారంటూపత్రికారంగానికి ప్రత్యేకంగా తెలిపారు కంప్యూటర్ కాలం వచ్చిన వెంకటరెడ్డి పల్లె హరిజనవాడ రోడ్డు దిక్కులే దే ద్విచక్ర వాహనదారులు సైకిల్ వాహనదారులు నిత్యముఈ బాటన వెళుతున్న దాదాపు 60 కుటుంబాలు నివాసం ఉన్నా వెంకటరెడ్డి పల్లె హరిజనుల గ్రామము నుండి సిమెంటు రోడ్డుకు నోచుకోని తారు రోడ్డుకు నోచుకోని దుర్భర పరిస్థితి ప్రభుత్వం ఉప ముఖ్యమంత్రి ద్వారా గ్రామీణ శాఖ మంత్రి ద్వారా వరాలు ప్రసాదించిన వెంకటరెడ్డి పల్లె హరిజనవాడ రోడ్డు నిర్మాణంలో వివక్షత చూపుతున్నారు అన్న చందంగా హరిజనుల గ్రామాలకు గిరిజనుల గ్రామాలకు మొదట ప్రాధాన్యతగా రోడ్లను ఏర్పాటు చేయాలి అంటున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ వరాలు అందించిన వెంకట రెడ్డి పల్లె హరిజనవాడకు అందని అడవి తల్లి బాట

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా గుర్తించి అడవి తల్లి బాట ప్రసాదించాలని గ్రామంలోని మహిళలు గర్భిణీ స్త్రీలు వయోవృద్ధులు చంటి బిడ్డ తల్లులు ద్విచక్ర వాహనదారులు

ప్రత్యేకంగా కోరుతున్నారు.

## పార్టీ బలోపేతమే లక్ష్యంగా... బూత్ లెవెల్ ఏజెంట్లు, ఇన్‌ఛార్జ్‌లతో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రత్యేక సమావేశం

**జనసముద్రంన్యూస్, మాచర్ల, పల్నాడుజిల్లా, మే22 ;**

మాచర్ల పట్టణంలోని పిఎల్ఆర్ కళ్యాణ మండపం నందు పల్నాడు జిల్లా వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన క్షేత్రస్థాయి నాయకులు, బూత్ లెవెల్ ఏజెంట్లతో రాబోయే (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియపై అవగాహన సమావేశం జరిగింది. కొత్త ఓటర్ల నమోదు, తప్పుల సవరణ మరియు మారిన వివరాల అప్‌డేట్ వంటి అంశాలతో ప్రతి ఒక్కరూ బాధ్యతగా





వ్యవహరించాలి. బూత్ స్థాయి కార్యకర్తలే పార్టీకి బలమైన పునాది. ఒక్క ఓటు కూడా మిస్ కాకుండా మనం అందర సమిష్టిగా కృషి చేసి పార్టీని మరింత బలోపేతం చేద్దాం అని అన్నారు. ఈ సమావేశంలో పవర్ పాయింట్ ద్వారా బిఎల్ఏ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కందుల రవీంద్రారెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు, మాచర్ల నియోజకవర్గం పరిశీలకులు కొమ్మినేని వెంకటేశ్వర్లు(కేవి)మరియు సత్తెనపల్లి నియోజకవర్గం పరిశీలికులు రేపాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.